THE ANDHRA PATRIKA-MADRAS.

"రాష్ట్ర సాధనకు ఇక ప్రాయోపవేశాలు అవసరంలేదు" —స్వామిసీతారాం ప్రకటన

—2 వ పేజీ

ఆంధ్రపత్రిక

3184 24

తాడేపల్లిగూడెం కాల్పులపై విచారణ జరిపించాలి —జిల్లా రైతుసంఘ తీర్మానం

—4 వ పేజీ

Regd. No. M, 1118 సంపుటం 39. సంచిక 263 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO. గురువారం 25-12-1952 వెల 1 అణా. హాలీ 0-1-2.

ఆంధ్ర రాష్ట్రం విషయమై మద్రాసులో ప్రధానమైన సంప్రదింపులు

ఆచార్య భావే ఆరోగ్యాభివృద్ధి

సంతృప్తికరంగా వున్నదని వైద్యుల ప్రకటన

ఇంఫాల్ పూర్తు, డిసెంబరు 23: ఆచార్య వినోబాభావే సంతృప్తికరంగా కోలుకుంటున్నారని నేటి మధ్యాహ్నము ఆయనను పరీక్షించిన ఢిల్లీ వైద్యశాఖమంత్రిణి డా॥ సుశీలా నాయర్, కాశ్మీరు మెడికల్ ఆఫీసరు సజీద్ ఖాన్ గారలు ప్రకటించారు. 'ఆచార్య భావే యింకా చాలా బలహీనంగా వున్నప్పటికీ ఆయన ఆరోగ్యాభివృద్ధి సంతృప్తికరంగా వున్నది. ఆయన ఆహారం పుచ్చుకుంటున్నారు. నేడు జ్వరం తగలలేదు. చికిత్స జరుగుతున్నది. గతరాత్రి ఆయనకు బాగా నిద్రపట్టింది' అని వైద్యులు ప్రకటించారు.

ఆసియా విద్యార్థి మహాసభ ప్రతినిధులతో రాష్ట్రపతి రాజేంద్రబాబు గోష్ఠి

నెహ్రూ, కట్జూ, రాజాజీలు పాల్గొనే సూచన

నగర భవిష్యత్తుపై డా॥ పట్టాభితో చర్చలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 24: ఆంధ్ర రాష్ట్ర సాధన మీద మద్రాసులో త్వరలో అతి ప్రధాన సంప్రదింపులు జరగబోతున్నవని నేడిక్కడ తెలియవచ్చింది. జస్టిస్ వాంచూ పరిశీలించే ఆర్థికాది విషయాలమీదకూడా చర్చ జరుగుతుందని తెలుస్తున్నది.

ప్రధాని నెహ్రూ కేరళ పర్యటన ముగించుకుని తిరిగి వెడుతూ సోమవారంనాడు (29 వ తేదీ) మద్రాసువచ్చి 3 గంటలు గడుపుతారు. అప్పుడాయన ముఖ్యమంత్రి రాజాజీతోనూ, తదితరులతోనూ సంప్రదింపులు జరుపుతారని భావించబడుతున్నది. భారత హోంమంత్రి డా॥ కట్జూ కూడా డిసెంబర్ 26వ తేదీకి మద్రాసు చేరుకుంటున్నారు.

డా॥ కట్జూ మద్రాసుకు వచ్చేముందు దారిలో కొద్దిసేపు బాగపూరులో ఆగదలచారు. అప్పుడాయన కె. వి. పి. వివేదికను తయారు చేసిన వారిలో ఒకరయిన డా॥ పట్టాభి సీతారామయ్య గారితో సంప్రదింపదచ్చును. డిసెంబర్ 29 వ తేదీన సేలంలో రాష్ట్రీయ కార్ ఫెడరేషనుకు ప్రారంభోత్సవం చేస్తారు.

డా॥ కట్జూ సేలంనుంచి తిరిగి వచ్చేటప్పుడు మద్రాసులో ఒక రోజు ఉంటారు. మద్రాసు ముఖ్య మంత్రితోనూ, తదితరులతోనూ ఆయన సంప్రదించే అంశాలలో ఆంధ్రరాష్ట్ర స్థాపన విషయం ఒకటయి ఉంటుందని భావించబడుతున్నది.

30-న మంత్రివర్గ సమావేశం

మద్రాసు మంత్రివర్గం ఈ నెల 30-వ తేదీ, కే॥ పై ఆంధ్రరాష్ట్ర నిర్మాణం సందర్భంలో చేయవలసిన పనులను గురించి నిర్ణయిస్తారని తెలిసింది.

యింకా వర్తమానం రాలేదట

మద్రాసు, డిసెంబరు 04: ఆంధ్ర రాష్ట్ర నిర్మాణం విషయమై కేంద్ర ప్రభుత్వంనుంచి యేమైనా వర్తమానం వచ్చిందా అని అడిగ్గా యింకా యేమీరాలేదని నేడు మద్రాసు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మూ విలేఖరితో అన్నారు.

కాశీం రజ్వీకి ఖాయిలా

సికిందరాబాద్, డిసెంబరు 24. హైదరాబాదు సెంట్రల్ జైలులో ఏళ్ళేండ్లనుంచి నమధిపిస్తున్న మాజీ రజాకార్ నాయకుడు కాశీం రజ్వీకి కొద్దిరోజులుగా కొద్దిగా జ్వరం కాస్తున్నది. మత కాంక్షలనుబట్టి ఆయన ఇప్పుడు ఒంటిపూటమాత్రమే భోజనం చేస్తున్నారు. మందులు పుచ్చుకోవడానికీ, పథ్యపానాలు పుచ్చుకోవడానికీ, విరాకరిస్తున్నారు. ఆయనప్పటికీ ఆయన ఆరోగ్యస్థితి పరిశీలించడానికి జైలు డాక్టరుకు తోడుగా ఇంకొక స్థానునుకూడ నియోగించారు.

డా॥ మౌలంకర్ స్వస్థత

ఇంకా రెండునెల్లు సంపూర్ణ విశ్రాంతి అవసరము

బరోడా, డిసెంబర్ 28: ప్రజాసభ స్పీకర్ మౌలంకర్ హృద్రోగము వయమైందని, ఆయనకు బాగా నిద్ర పట్టుతున్నదని హృద్రోగ చికిత్సలో ప్రసిద్ధుడైన బొంబాయి వైద్యుడు డా॥ హెడీ తెలిపినట్లు బరోడా జిల్లా కాంగ్రెసు కమిటీవారు ప్రకటించారు. శ్రీ మౌలంకర్ ఆరోగ్యం సంతృప్తికరంగా వున్నదని డా॥ హెడీ చెప్పుతూ ఆయన రెండునెల్లు సంపూర్ణంగా విశ్రాంతి తీసుకోవాలని సలహా యిచ్చారు.

హేగ్, డిసెంబర్ 24: పారిస్ యుఎ వార్తాసంస్థ టాప్ హేగ్ విలేఖరిని నేడు గూఢచారివలె వ్యవహరిస్తున్నాడన్న ఆరోపణపై అరెస్టు చేయబడ్డాడు.

అణుశక్తి అభివృద్ధికి నాలుగేళ్ల కార్యక్రమం

ప్రభుత్వం నిశ్చయంపై ప్రధాన మంత్రి ప్రకటన

మోనజైట్ యంత్రాగారానికి నెహ్రూ ప్రారంభోత్సవం

ఎలూర్ (ఆల్వాయ్), డిసెంబరు 24. భారతదేశంలో అణుశక్తి అభివృద్ధి 4 సం॥ల కార్యక్రమం ఒకదానిని భారత అణుశక్తి సంఘం తయారు చేసిందనీ, దానిని భారత ప్రభుత్వం ఆమోదించిందనీ ప్రధాని నెహ్రూ నేడిక్కడ వెల్లడించారు. అణుశక్తి ఉత్పత్తికి ఉపయోగించే మోనజైట్‌ను తయారుచేసే ఫాక్టరీకి పండిత నెహ్రూ నేడు ప్రారంభోత్సవం జరిపారు.

"యీ కార్యక్రమంలో పరిశోధనకు ఉపయోగించే ఒక మ్యూరకం అణుశక్తి యంత్రాన్ని నిర్వాటుచేయటం జరుగుతుంది. భవిష్యత్తులో పారిశ్రామిక ఉపయోగాలకూ, సాంఘిక ప్రయోజనాలకూ అణుశక్తి చాలా తోడ్పడుతుంది కనుక, అణుశక్తి అభివృద్ధిపట్ల భారతప్రభుత్వం విశేష శ్రద్ధ వహించిందని నెహ్రూ వివరించారు

నేడిక్కడ ప్రారంభమయిన మోనజైట్ ఫాక్టరీ ఇండియన్ రేర్ ఎర్త్స్ సంస్థనీ, రేడియం తయారుచేసే సముద్ర తీరంలో దొరికే ఇసుకలోనుంచి మోనజైట్‌ను తీస్తుంది. రేడియంధర్మాలుగల తోరియంలాంటి పదార్థాన్ని మోనజైట్ నుంచి తీస్తారు. ఈఫాక్టరీ ప్రస్తుతం ఏడాదికి 1500 టన్నుల ఇసుకను పని చేస్తుంది. కొద్దిమార్పులతో 8 వేలటన్నులను పనిచేయించే ఏర్పాటుకున్నది. 80 లక్షల రూపాయిల ఖర్చుతో ఇది నిర్మించబడ్డది.

సింధ్రీవద్ద మరిరెండు ఎరువుల కర్మాగారాలు

నిర్మాణం వచ్చేసంవత్సరం ప్రారంభమవుతుందట

కలకత్తా, డిసెంబరు 23. సింధ్రీ సమీపంలో రెండు కొత్త ఎరువుల ఉత్పత్తి కర్మాగారాలు నెలకొల్పడమవుతుందని సింధ్రీ ఎరువుల వుత్పత్తి కార్మాగారం మేనేజరు బి. సి. ముఖర్జీ అన్నారు ఇవి అమెరికా సహాయంతో నెలకొల్పబడతాయనీ, నిర్మాణం వచ్చే సంవత్సరం ప్రారంభమవుతుందనీ ఆయన అన్నారు. ఒక కర్మాగారంలో ఉరియా, అమ్మోనియం సైట్రేట్ రెండోదాంట్లో మెథనాల్ ఉత్పత్తి అవుతాయట. మొదటిదానికి 90 లక్షల డాలర్లు ఖర్చు అవుతుందట రెండోదానికి యంత్రపరికరాలు ఇదివరకే కొనడమయిందనీ, నిర్మాణ ఖర్చులు మాత్రమే పెట్టుకోవలసిందనీ ఆయన అన్నారు మనదేశంలో అమ్మోనియం పర్చేటు ఉత్పత్తికి ఇక కర్మాగారాలు నెలకొల్పవలసినవే వస్తాయి

ఇజ్రెల్ ప్రభుత్వంపై విశ్వాస ప్రకటన

జరుసలమ్, డిసెంబర్ 23: లేబర్ బెన్‌గురియాన్ నాయకత్వమున యేర్పడిన నూతన కొయలిషన్ ప్రభుత్వంపై ఇజ్రెల్ పార్లమెంటు నేడు 61-24 వోట్లతో విశ్వాసం ప్రకటించింది. స్పీకరు నూతన ప్రభుత్వాన్ని అభినందించగా కమ్యూనిసులు వామ పక్షానికి చెందిన యునైటెడ్ లేబర్ పార్టీ సభ్యులు కేకలు వేస్తూ అసమ్మతి తెలిపారు. ఈ కేకలుమూలాన, అల్లరిమూలాన స్పీకరు తన ప్రసంగాన్ని ముగించలేకపోయింది. అపూర్వమైన ఈ కోలాహలంలో సభ వాయిదాపడింది.

రాష్ట్రనిర్మాణ సమస్యలపై గవర్నర్‌తో ప్రకాశంగారి చర్చలు

శ్రీ వాంచూ విచారణకు ఆంధ్ర నాయకుల సన్నాహాలు

నగర భవిష్యత్తు రాష్ట్రరాజధాని గురించి ముఖ్యమైన సంప్రతింపులు

మద్రాసు, డిసెంబరు 24: శ్రీ ప్రకాశం పంతులు గారు ఈ రోజు సాయంత్రం రాష్ట్రగవర్నరు శ్రీ ప్రకాశ్‌ను కలుసుకున్నట్లు తెలుస్తున్నది ప్రదేశ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డిగారు గవర్నరును నేడుదయం కలుసుకున్నారు.

ప్రకాశం పంతులుగారు రెండు రోజులక్రితం రిపబ్లిక్ ఉపాధ్యక్షుడు డా॥ రాధాకృష్ణన్‌ను కలుసుకొని రాష్ట్రనిర్మాణం, వాంఛూ విచారణ, నగర భవిష్యత్తు, రాష్ట్రప్రభుత్వ కార్యస్థానం మొదలైన విషయాలను చర్చించారు. ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డిగారు ఈవిషయాలన్నింట్లో కూలంకషంగా ప్రకాశం పంతులుగారితోనూ, స్థూలంగా డాక్టర్ రాధాకృష్ణన్, శ్రీ ప్రకాశ్ గార్లతోనూ చర్చించినట్లు తెలుస్తున్నది.

వాంఛూ విచారణ సందర్భంలో నగర భవిష్యత్తు విషయం గురించి అయితే నేమి, ఆంధ్రప్రభుత్వ కార్యస్థానం విషయం అయితే నేమి ఆంధ్ర రాజకీయపక్షాల వారందరూ సమిష్టిగా ఒకే వివేదికను సమర్పించడం అవసరము, ఉచితము అనే వాయకులందరూ భావిస్తున్నట్లు కన్పిస్తుంది.

కేంద్రప్రభుత్వం ఇప్పటికే ఆంధ్ర, ఆంధ్రేతర మద్రాసురాష్ట్రాలకు, పంచవర్ష ప్రణాళిక అమలు పూర్తిఅయ్యేవరకూ, ఒకగవర్నరు, ఒకే హైకోర్టు వుండటం అవసరమని భావిస్తున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది. వాంఛూ మూర్తి వాంచూ ఆంధ్రరాష్ట్రం ఏర్పడినతరువాత మద్రాసు నగరం ఏం కావాలి అన్న విషయానికి గాక, నూతన ఆంధ్రరాష్ట్రం ఆర్థికపరమైన ఇబ్బందులు లేకుండా, విశేషమైన పెట్టుబడి ఖర్చులు లేకుండా ఎలా ఏర్పడుతుందనే విషయానికే ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వవచ్చు.

ఏమైనా వాంచూ విచారింపవలసిన విషయాలను కేంద్రప్రభుత్వం స్పష్టంగా, అందిగ్గంగా తయారుచేయవలసివుంది ఆ విచారణాంశాలదృష్ట్యానే ఆంధ్ర వాయకులు తమ వివేదికను తయారు చేయవలసి వుంటుంది. ఈలోపున నూతన రాష్ట్రానికి నగరాలను విదిలిస్తూ, కొన్నాళ్ళ వరకూ ఆంధ్రప్రభుత్వ కార్యాలయాలు మద్రాసులోనే వుండటం ఏవిధంగా అవసరమో వివరిస్తూ ఒక శాస్త్రీయ వివేదికను తయారు చేయడం అవసరమని కూడా ఆంధ్ర వాయకులు భావిస్తున్నారు.

ప్రస్తుతం నగరంలో సాగుతున్న సంప్రతింపులు పర్యవసానంగా వాంచూ విచారణ సుకరం కాగలదని, ఆంధ్రనాయకుల సౌకర్యాలుంటున్న పనుల్లో పరిష్కారం కాగలదని విషమజ్ఞులు విశ్వసిస్తున్నారు.

సంజీవరెడ్డిగారి ఆశావహం

మద్రాసు డిసెంబరు 24: ఆంధ్రరాష్ట్ర రాజధాని కనీసం ఇతర ఏర్పాట్లు చేసుకొనేవరకు అయినా అవస్యం మద్రాసులో వుండి తీరాలి. తుళుకనీడ ప్రతిపాదనకు తమిళ సోదరులు కూడా తప్పక అంగీకరించగలరని నాకు. ఆంధ్రుల న్యాయమైన తుళుకోర్కెను విస్పష్టీకరించే ఏన్యాయమూర్తిగానీ నుర్తించగలరని ఆశిస్తున్నాను 'ఈవిషయంలో ఆంధ్రులలో ఎట్టి భేదాభిప్రాయం లేదు. అని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు నీలం సంజీవరెడ్డిగారు ఆంధ్రపత్రిక ప్రతినిధికి నేడు తెలియచేశారు

సంజీవరెడ్డిగారు నేడు ఉదయం ఆంధ్రరాష్ట్ర నిర్మాణం సందర్భంలో 8 నుంచి 9-30 వరకు గవర్నరు శ్రీ ప్రకాశ్‌గారితో సంప్రతింపులు జరిపారు. 9-30నుంచి 11 వరకు మద్రాసు మంత్రులు డా॥ మల్లవరపు వెంకటకృష్ణారావు, నాయకంటి శేఖరరెడ్డి, బలుసు పట్టాభిరామారావు, సంజీవయ్యగార్లతో సంప్రతింపులు జరిపారు. తిరువాంకూర్ ప్రజా సోషలిస్టునాయకుల విజయనగరంరాజా, ఎం. ఎస్. అప్పారావు గార్లతో మాట్లాడారు.

సంజీవరెడ్డిగారు ఇవ్వాళ రాత్రి పాసింజరులో బయలుదేరి విజయవాడ చేరుతున్నారు. 25, 26, 27 అక్కడ వుండి 28 వుదయం మద్రాసు చేరుతారు 29 రాత్రి తిరిగి బయలుదేరి ఢిల్లీవెళ్ళి 2 వ తేదీ మద్రాసు వస్తారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం లేపు విజయవాడలో సమావేశమై ఆంధ్ర రాష్ట్ర రాజధాని, ఇతర ఏర్పాట్లు చేసుకోవేవరకూ మద్రాసులోనే వుండాలనీ, మద్రాసును ప్రత్యేకరాష్ట్రంగా ఏర్పాటు చేయాలనీ తీర్మానించనున్నట్లు అభిజ్ఞ వర్గాలలో తెలిసింది.

కార్యాచరణసంఘ సమావేశం

మదరాసు, డిసెంబరు 24: ఆంధ్ర రాష్ట్ర నిర్మాణ సందర్భంలో ఇప్పుడు ప్రాయోపవేశాలు చేస్తున్నవారు మూలాలన్నీ సంకల్పించినవారు ప్రస్తుతానికి పూనుకోవలదని శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులుగారి అధ్యక్షతనున్న త్యాగరాయనగరు సౌమ్య బాగులో సమావేశమైన కేంద్ర కార్యాచరణ సంఘంవారు తీర్మానించారు.

న్యాయమూర్తి వాంఛూగారికి సమర్పించవలసి నటువంటి విజ్ఞప్తినికూడా సర్వాంధ్రజన సమ్మతంగాను తమిళులకు సయితం తృప్తికరంగా ఉండేటటువంటిదిగాను తయారు చేశామని కార్యాచరణసంఘంవారు యీ వాళ్ళ ఒక ప్రకటనలో తెలియజేస్తున్నారు. విదర్భులు యిప్పుడు ప్రకటించటం మంచిదికాదని ఆంధ్రులంతాకూడా యీ విజ్ఞప్తిలోని అంశాలతో అంగీకరిస్తారని సంఘంవారు ఆశిస్తున్నారు.

సమావేశానికి శ్రీయుతులు బులుసు పాంబమూర్తి పామి వెంకటావలంచెట్టి విజయనగరం రాజా, యం. యస్. అప్పారావుగార్లు హాజరయ్యారు.

మద్రాసును, అందరికీ ఉమ్మడిగా ఉంచేటట్లు, ప్రత్యేక రాష్ట్రం చేసి తీరాలనీ, ఆంధ్ర ప్రభుత్వ రాజధాని మద్రాసులోనే వుండాలనీ, దక్షిణాదిన ఇదివరలో కట్టుకొన్న ప్రాజెక్టులకు ప్రత్యామ్నాయంగా ఆంధ్రులకు పరిహారం ఇచ్చితీరాలనీ కేంద్ర కార్యాచరణసంఘంవారి విజ్ఞప్తిలో వుండగలదని తెలుస్తున్నది.

కృష్ణానది నీటిమట్టం

విజయవాడ, డిసెంబరు 20: ప్రస్తుతం కృష్ణానదిపద్ద నీరు ఆనకట్టగుటానికి 15 అడుగులు పైగా ప్రవహిస్తున్నది.

పోటారుకార్ల విడిభాగాల ధరల తగ్గింపు

కేంద్రప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబరు 23: వినియోగదార్లకు చవకగా మోటారు భాగాలు లభ్యమవుతాయని వాణిజ్య, పరిశ్రమల శాఖ ప్రకటన తెలుపుతున్నది.

ప్రకటన ఇలావున్నది: "వినియోగదార్లకు మోటారు భాగాలను చవకగా అందజేసే సమస్యను భారత ప్రభుత్వం వారు విచారించారు. మోటారు భాగాల వర్తకులతో, పారిశ్రామికులతోను ఈ విషయమును గూర్చి ఆలోచించారు. అమ్మకందరలలో తగ్గింపులు చేయ ఈ మోటారు భాగాలను సమావేశ పరిచేవారిలో ముఖ్యులు అంగీకరించారు. నిర్ణీత విలువకలిగి కొంతపరుకు కొనే వర్తకులకు భారీ వినియోగదార్లకు అమ్మడానికీగూడా వారు అంగీకరించారు. అవగా ఈ మోటారుభాగాలు అమ్మడానికి అధికారంపొందిన ఏజంట్లకు యేధరకు అమ్మకం తక్కువకో ఆ ధరకే మోటారు భాగాలు వర్తకులకు, విశేషంగా మోటారు భాగాలను వినియోగించే వారికి లభ్యమవుతవని. మోటారుభాగాల దిగుమతి ధారాళంగా జరగడానికి యేర్పాట్లు చేయాలనికూడా నిర్ణయించబడింది. ఈ నిర్ణయానుసారం వచ్చే అర్థసంవత్సరంలో నుర్తించబడిన సమావేశధార్లకు మాత్రమే గాక మోటారు బండ్లదళ యజమానులకున్నూ, మోటారుభాగాల వర్తకంచేస్తూ భారీఎత్తున దిగుమతి చేయ సిద్ధంగా వున్నవారికిన్నీ గూడా లైసెన్సులు యివ్వడమవుతుంది. వచ్చే అర్థసంవత్సరంలో అవలంబించే దిగుమతి విధానమునుగూర్చి జరిగే ప్రకటనలో ప్రభుత్వంవారు వివరాలు తెలుపుతారు. ఈ చర్యలు వినియోగదార్ల కందరికీ లాభకరమగేటట్టు ప్రభుత్వంవారు విశ్వసిస్తున్నారు.

గూర్ఖా సైనికుల సమీకరణకు బ్రిటన్‌కు నేపాల్‌లో సౌకర్యం

న్యూఢిల్లీ, డిసెంబర్ 23: బ్రిటిష్ సైన్యాల్లోకి ఘూర్కాలను నేపాల్‌లో రిక్రూట్ చేసుకొనే పగుపాయాలను బ్రిటన్‌కు సమకూర్చడానికి నేపాల్ ప్రభుత్వం అంగీకరించినట్లు రూఢిగా తెలుస్తున్నది. ఈ ఏర్పాటు ఒక రహస్యపాటు మాత్రమే కాగుతుంది.

ఇండియాలో ఇట్టి రిక్రూట్‌మెంటు పూర్తికాలాలు ఇక పొగవని, ఇండియా బ్రిటన్‌కు గట్టిగా తెలుపుకు జేసిన అంతరం 2 నెలల క్రితం ఈ నేపాల్‌లో బ్రిటన్ తరపూలో చపలు ప్రారంభించింది. అది తీవ్రతరంగా పర్యవసించాయి.

ఇక నేపాల్‌లో రిక్రూట్ అయినవారు ఇండియా గుండా ప్రయాణం చేయడాన్ని గూర్చి ఎం ఎస్ సైనికులయితేగాను ఎందుచేత ఇండియాలో ప్రయాణం చేయడానికి నేపాలీలకు పరిమిట్లు ఇవ్వవలసరం లేదు అయితే ఈ ప్రయాణాన్ని వారు నిరాయుధులై, మూకుమ్మడుగుల్లోనే మాత్రమే చేయాలి.

ఈ ఘూర్కా రిక్రూట్‌మెంటును గూర్చి ఇండియా, నేపాల్ బ్రిటన్‌ల మధ్య 1947లో ఒక ఒప్పందం జరిగింది. దాన్ని అనుసరించి నేపాల్‌లో 8 బెటాలియన్‌లను సైనికులుగా రిక్రూట్ చేసుకోగల అధికారం బ్రిటన్‌కు దక్కివుంది.

డా॥ ఎల్. సి. జెయిన్

గ్వాలియర్, డిసెంబర్ 23: మధ్యభారత్ ప్రభుత్వ ఆర్థిక సలహాదారైన డా॥ ఎల్. సి. జెయిన్ గారు సాగర్ విశ్వవిద్యాలయ ఆర్థిక, వాణిజ్యశాఖ ప్రధానాచార్యులుగా నియమితులైనారు. కొద్దిరోజులలో ఆయన ఈ పదవిని స్వీకరించి డిసెంబరు 29వ విశ్వరాజ్య సమితి పక్షమున ఆఫ్‌గన్ ప్రభుత్వ ఆర్థిక సలహాదారుగా కాబూల్ వెళ్లుతారు

హిందూ మహాసభ సమావేశం

భోపాల్, డిసెంబర్ 24: డిసెంబర్ 28, 29, 30 వ తేదీలలో అఖిల భారత హిందూ మహాసభ 30వ వార్షిక సమావేశం భోపాల్‌లో జరుగుతుంది.

కాస్టిక్‌సోడా పరిశ్రమ

ఆల్వాయ్, డిసెంబరు 28. తిరువాంకూర్ కొచ్చిన్ కెమికల్స్ లిమిటెడ్ వారు ఇర్పట సెలకొల్పిన కాస్టిక్ సోడా కర్మాగారాన్ని నేడు ఆ రాష్ట్రం పరిశ్రమలమంత్రి శ్రీ గోవిందమీనన్ ఆవిష్కరించారు

ఇంతవరకు ప్రారంభించిన మోనజైట్ ఫ్యాక్టరీ ఏ పెరియార్ నది ఒడ్డున వున్నదో, ఆ ఒడ్డునకే, దాని ప్రక్కనే, దీన్నికూడా నిర్మించారు. ఇండియాలోవున్న కాస్టిక్ సోడా కర్మాగారాల్లోకల్లా ఇది పెద్దదని అనుకుంటున్నారు. ఇందులో రిఫైన్డ్ రకం సోడాను తయారుచేస్తారు. దేశంలో వున్న రిఫైన్డ్ మన్నుపరిశ్రమ అవసరాలను అన్నింటిని తీర్చి అంతా పోడా ఈ ఒక్క ఫ్యాక్టరీలోనే ఉత్పత్తి అవుతుంది.

ది తిరువాంకూర్ ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ వారు ఒక 10 లక్షలు, పెట్టూర్ కెమికల్స్ అండ్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ వారు ఒక 10 లక్షలు, కొచ్చిన్ తిరువాంకూర్ యూనియన్ ప్రభుత్వంవారు ఒక 25 లక్షలు పెట్టుబడి పెట్టి, ఫ్యాక్టరీని, తిరువాంకూర్ కొచ్చిన్ కెమికల్స్ లిమిటెడ్‌ను స్థాపించారు.

గ్వాలియర్ సమీపంలో విమాన ప్రమాదం: ముగ్గురి మరణం

గ్వాలియర్, డిసెంబరు 23: నిన్న వేకువజామున యిక్కడినుండి హైదరాబాదుకు బయలుదేరిన భారత విమాన దళ డకోటా విమానం ఒక గంట ప్రయాణం చేసినమీదట యిక్కడికి 68 మైళ్ళ దూరమున శివపురి జిల్లాలో నికసుల గ్రామందగ్గర కూలిపోయింది. విమానంలో వున్న ముగ్గురూ వెంటనే మరణించారు. విమానంలో కెప్టెన్ చోదకుడు హరదేవ్ సింగు, పహాయ విమాన బోదకుడు ఖేమ్‌రాయ్, వైర్‌లెస్ ఆపరేటరు కృష్ణస్వామి వుండిరి ముగ్గురూ దుర్మరణం పాలైనారు. విమానం కూలిన సంగతి తెలియగానే శివపురి కలెక్టరు కొంతమంది పోలీసులతో ఆ ప్రదేశానికి వెళ్లి వారి జేబులలో వున్న కాగితాల సహాయంతో వారి పేర్లు కనుకొన్నారు. కళేబరాలను శివపురిజిల్లా ముఖ్యపట్టణానికి తీసుకొనిరావడానికి యేర్పాట్లు చేశారు. పైనిక మర్యాదలతో అంత్యక్రియలు జరపడానికిగాను శవాలను మిలిటరీ అధికారులకు వప్పజెప్పాల్సిందని ఝాన్సీ మిలిటరీ ఆఫీసరు కెప్టెన్ నిరంజనసింగు కలెక్టరును ప్రార్థించారు. మధ్యభారత్ ప్రభుత్వ ప్రధానవద్దనుండి లాంఛనంగా అనుమతి రాగానే శ[illegible] మిలిటరీ అధికారులకు వప్పజెప్పుతారు.

గంటల పంచాంగం

పండిత పంచాంగ పౌష శుక్ల పంచమి 1952 సం॥ డిసెంబరు 25 గురువారం శు॥ పంచమి ప 11-5 రేవ ప 2-14 వర్జ్యం లేదు.

శు॥ దశమి డిసెంబరు 26 శుక్రవారం శు॥ దశమి ప 10-1 అశ్వి ప 1-51 వర్జ్యం ప 9-55 ల 11-29 శు. రా ప 11-26 ల 1-2 శు.

ఆంధ్రపత్రిక

ఒకరు లేయని యొపరించిన కరువని యుద్రియము శత మనంబున కగు ఆ పౌరులకు నవసేయుటకొరకు పరాయణము పరమధర్మపరమం కెల్ల. (మహాభారతము)

పండిత పంచాంగ పౌష శుక్ల పంచమి

గురువారం

ప్రకాశంగారి సలహా

ఆంధ్ర రాష్ట్రావతరణ తథ్యం అనే భావం రాష్ట్రంలోని అన్ని రాజకీయ వర్గాల్లోనూ కల్గింది. ఇది అత్యంత శుభసూచకం. రాష్ట్రం రాగలదనే లక్షణాన్నున్నదనేవిశ్వాసం, ఆంధ్రనాయకులను, ఆంధ్రప్రజానీకాన్ని కార్యోన్ముఖుల చేయగలదు. ప్రకాశం పంతులుగారు మొన్న మంగళవారం చేసిన ప్రకటన, రాష్ట్ర నిర్మాణానికి సమైక్యకృషి జరగదేమోనని కొన్నివర్గాల్లో ఇంతవరకూ వుంటున్న సందేహాలను, నివృత్తిచేయగలదు. న్యాయమూర్తి కాశీనాథ్ వాంఛాకు ఆంధ్రులందరూ కలసి సమష్టి విజ్ఞానాను సమర్పించడం వాంఛనీయము, అవసరము అని పంతులుగారు చేసిన సూచనను, రాష్ట్రంలోని అన్ని రాజకీయపక్షాలవారూ అంగీకరిస్తారనే మా విశ్వాసం. ఇట్టి సమైక్య కృషి నేటి పరిస్థితులలో అత్యంత అవశ్యకమని సూచించియుంటిమి. వీలైనంత శీఘ్రంగా రాష్ట్రాన్ని పొందాలనే వంతులుగారున్నూ అత్రం వున్నారు కనుక వారితో ఇతరులు సహకరించడానికిగాని, వారు ఇతరులతో సహకరించడానికి గాని ఎట్టి ప్రతిబంధకాలూ లేవు

చెన్నపట్నం భవిష్యత్తు విషయమై ఆంధ్రులుచేసే ఆందోళన, ప్రతిపాదించే కోరికలు తమిళులకు కష్టం కల్గింపరాదని శ్రీ ప్రకాశంపంతులుగారుచేసిన విజ్ఞప్తిని ఆంధ్రులందరూ పాలింపవలెను. - మద్రాసును ప్రత్యేకరాష్ట్రంగా చేయాలని, అలా చేయడం నూత్న ఆంధ్ర రాష్ట్రం దృష్ట్యా అత్యంత వాంఛనీయమని, న్యాయమూర్తి వాంఛాకు ఒకసమగ్ర నివేదికను సమర్పించుట అవసరమనే విషయంలో భిన్నాభిప్రాయాలకు తావులేదు అయితే ఆంధ్రరాష్ట్రనిర్మాణంతోబాటే మద్రాసు నగరం కూడా ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడాలని పట్టుబట్టడంగాని, అలా జరగని పక్షంలో ఆంధ్ర రాష్ట్రం అవసరంలేదని తిరస్కరించడం గాని కార్యసాధకులకు అనుసరణీయమైన మార్గంకాదు. నగర భవిష్యత్తు నిర్ధారణలో ఆంధ్రులు ప్రముఖ భూమికను నిర్వహించవలసి వున్నది ఇందుకు స్వరాష్ట్రం ఇవ్వగల అధికారం, బలంతో సన్నద్ధం కావలసివుంటుంది.

ప్రస్తుత పరిస్థితులలో ఆంధ్రులకు, నూత్న ఆంధ్ర రాష్ట్రానికి అత్యంత ముఖ్యమైన విషయం ఆంధ్రప్రభుత్వ కార్యస్థానం. మద్రాసును కమిషనరేట్ రాష్ట్రంగా చేయడం అంటే, ఆంధ్రరాష్ట్ర రాజధాని తాత్కాలికంగానే అయినా మద్రాసులో వుండటానికి వీలు లేకుండా చేయడమే అవుతుంది. అంతేగాదు. ఆంధ్రేతర మద్రాసు రాష్ట్రాన్నికూడా ఈ క్షణంలోనే వివిధభాషా ప్రాంతాల క్రింద విడగొట్టి తమిళ, కేరళ, కర్నాటక రాష్ట్రాల నిర్మాణం కూడా తక్షణం జరగవలసిన అవసరాన్ని కల్పించినట్లవుతుంది. అంతవనీ జరిగేవరకూ ఆంధ్రరాష్ట్రనిర్మాణ కార్యక్రమం వాయిదావేడవలసి వస్తుంది ఇంతపనికి కేంద్రప్రభుత్వం ఇంతలో పూనుకొనదు కనుక రాష్ట్ర నిర్మాణం తిరిగి వాయిదావేడే ప్రమాదం ఏర్పడుతుంది.

వీటన్నింటినీ గమనించే న్యాయమూర్తి వాంఛాకు మన కోరికలను చొందు పరచడంతో బాటు, మన అవసరాలను వివరిస్తూ నివేదికను తయారు చేయవలసి వున్నది

మద్రాసు సమస్యా పరిష్కారానికి మనము సూచనలు చేయవచ్చును. ఆంధ్రేతర మద్రాసు రాష్ట్ర విభాగం జరిగే సమయంలో మన ప్రతిపాదనలను పాటించాలని పట్టుబట్టవచ్చును. కాని మద్రాసునగర భవిష్యత్తు విషయమై మనం ప్రదర్శించే పట్టుదల, ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ కార్యస్థానం కొంత కాలం నగరంలోనే వుండేందుకు వీలుగా జరిగే ఏర్పాట్లకు విఘాతం కల్పించరాదు. మన ప్రభుత్వ కార్యస్థానాలు మద్రాసులోనే వుండవలసి వస్తుంటే మనం ప్రకాశం పంతులుగారు ప్రకటించినట్లు తమిళ సోదరులకు కష్టం కల్గింపరాదు వారి మనస్సును నొప్పింపరాదు.

ఈ దృష్ట్యా నే ఆంధ్ర ప్రదేశ కాంగ్రెస్ సంఘం కూడా, కేంద్ర ప్రభుత్వ ఆంధ్ర రాష్ట్ర నిర్మాణ నిర్ణయాన్ని పరిశీలించవలసి వుంది. న్యాయమూర్తి వాంఛాకు తాము ఏమి నివేదింపదలచింది విచారించుకోవచ్చునుగాని వెల్లడింపవసరంలేదు. ప్రధాన మంత్రి డిసెంబరు 19 వ తేదీ ప్రకటనకు తమ హర్షాన్నీ, ఆమోదాన్ని తెలుపుతూ తీర్మానంచేసి ఇతర వాయకులతో పర్చించి వాంఛాకు సమర్పింప వలసిన నివేదికను తయారు చేయడానికొక ఉపసంఘాన్ని నియమింపవచ్చును. శ్రీరాములు గారి నిర్యాణానంతరం రాష్ట్రంలో జరిగిన విషాదసంఘటనలకు తమ విచారాన్ని వెల్లడింపవచ్చును ప్రదేశ కాంగ్రెస్ సంఘం తన పైగల గురుతర బాధ్యతను అందరికీ గౌరవప్రదంగాను, తృప్తికరంగానూ నిర్వర్తింపగలదనే మా విశ్వాసం.

ప్రకాశం పంతులుగారు అభిప్రాయపడినట్లు "తమిళ సోదరులు మన కోరికను, న్యాయదృష్టితో, నిష్పాక్షికంగా విచారిస్తే, ఇది చాలా సబబైనదని అంగీకరింపగలరు." అయితే తమిళసోదరులకు ఉద్రేకం కల్గింపక వారు న్యాయ, నిష్పాక్షిక దృష్టితో విషయాన్ని పరిశీలించడానికి తగిన పరిస్థితులను కల్పింపవలసి వుంటుంది. మహనీయుడు, మహాతపస్వి, శ్రీ పొట్టి శ్రీరాములు గారు అట్టి పరిస్థితులను కల్పించడానికి తమప్రాణాన్ని అర్పించారు.

ఇక పంతులుగారుమద్రాసు ప్రభుత్వం ఆంధ్రపట్టణాలలో ఒక్కడక్కడ అమలు జరిపిన 144 సెక్షను ఉత్తరువులను ఉపసంహరించాలని సూచించారు. విశాఖపట్నంలో ఆ ఉత్తరువు ఉపసంహరింపబడినది. ఇతరచోట్లకూడా అవిధంగానే జరుగుతుందని ఆశిస్తున్నాం. శ్రీ ప్రకాశంపంతులుగారూ, వారి కార్యావరణ సంఘము న్యాయమూర్తి వాంఛా విచారణలో పాల్గొనడానికి నిశ్చయించుకొన్నారు. ఈ విచారణ శాంతంగా, సాఫీగా, తృప్తికరంగా సాగడానికి అనుకూలమైన పరిస్థితులను కల్పింపవలసిన బాధ్యత నాయకులపై ప్రజలపై ఎంతవున్నదో ప్రభుత్వంపై కూడా అంతే వున్నది.

మంత్రి యు. కృష్ణరావుగారి ఎన్నిక

ప్రకాశంగారి పిటిషన్‌పై ట్రిబ్యునల్ తీర్పు

మద్రాసు, డిసెంబరు 24. మద్రాసు ఎన్నికల న్యాయస్థానం వారు హార్బరు నియోజకవర్గంనుంచి మద్రాసు అసెంబ్లీకిచ్చిన మంత్రి డా॥ ఉడిమి కృష్ణారావుగారి ఎన్నిక చెల్లనేరదని టంగుటూరి ప్రకాశంగారి ఎన్నికాక్షేపణ దరఖాస్తులోని ఆరోపణలు ఒక్కటీ ఋజువు గావనందున కొట్టివేస్తున్నామని ఇవాళ సెక్రటేరియట్‌లో తీర్పు ఇచ్చారు.

శ్రీ. వి. వెంకటాచలయ్యారు, సయ్యిద్ ఇమామ్‌ఉద్దీన్, చంద్రశేఖరన్ గారలు ఇవాళ ప్రకాశంగారి దరఖాస్తులో తీర్పునిస్తూ, దరఖాస్తుదారు తెలిపినటుల ఓటర్లకు లంచాలిచ్చి ఓట్లు వేయించుకున్నటుల పాత్మయినగాని, ఓట్ల లెక్కింపులో విబంధనల సరిగా గమనించలేదనిగాని ఋజువుగాలేదన్నారు. కాంగ్రెసు ఆఫీసుకు వెళ్లి ఓటరుపెంబరు తెచ్చుకోమనడం ఎన్నికతో కోత్యం చేసుకోవడం గాదన్నారు. తమిళకాంగ్రెసు అభ్యర్థులు ఏ అధికారం లేకుండా పోలింగు బూతులో కూర్చుని ఓట్లు వేయించాడనీ ఋజువుగాలేదనీ, ఒక మహమ్మదీయ స్త్రీ ఉర్దూలో మాట్లాడినంత మాత్రాన ఓట్లు వేయించడంలో కోత్యం చేసుకున్నటుల గాదనీ తెలియచేశారు. దరఖాస్తుదారు ప్రతివాదిగాక, మరి 7 గురు అభ్యర్థులు ఎన్నికలో పాల్గొన్నారనీ, వారెవ్వరూ పాత్మ్యం ఇవ్వడానికి కాలేదనీ, ఎవ్వరూగూడా ఎన్నికనిబంధనలు ఓట్లు లెక్కపెట్టేవేళ అతిక్రమించినటుల ఆక్షేపణ దాఖలు చేయలేదనీ, ప్రతివాది 14 వేల మెజారిటీతో నెగ్గినందున, ఎన్నికతీరిక ప్రధానంగాగాని, మరే విధంగాగాని మారునట్లు దరఖాస్తుదారు ఋజువు చేయలేకపోయారనీ, వారి ఎలెక్షను ఎలెంట్లు ఏ విధమైన ఆక్షేపణ తెలిపి ఉండలేదనీ, అందువల్లను వారి ఆరోపణలు ఏ ఒక్కటీ ఋజువు కానందున దరఖాస్తు కొట్టివేస్తున్నామనీ తీర్పు ఇచ్చారు.

మొదటి ప్రతివాది డా॥ కృష్ణారావుగారికి రూ. 500, రెండవ ప్రతివాది కార్పొరేషను కమిషనరు వల్లూరనీహంగారికి రూ. 500 ఖర్చులు పాలకు రూ. 8% వడ్డీతో దరఖాస్తుదారు ఇచ్చుకోవాలని న్యాయమూర్తులు నిర్ణయించారు. ఇవాళటితో ఈ వ్యాయస్థానం రద్దయినది. ఇది వారి ఆఖరి తీర్పు.

ఈ కేసులో ప్రకాశంగారి పక్షాన దువ్వూరి సర్వరాజు, కంచిభట్ల కృష్ణమూర్తిగారలు, డా॥ కృష్ణారావుగారి పక్షాన వి. టి. రంగస్వామి అయ్యంగారూ, రెండవ ప్రతివాది పక్షాన గవర్నమెంటుప్లీడరు పెనుమత్స సత్యనారాయణరాజుగారలు వాదించారు.

పశ్చిమ తీరంలో కొత్త రైలుమార్గం

ప్రధాని నెహ్రూ శంకుస్థాపన

ఎర్నాకుళం, డిసెంబరు 23. పశ్చిమ తీరంలో ఎర్నాకుళంనుంచి కొయిలన్ వరకూ 96½ మైళ్ల పొడుగున కొత్త మీటర్ గేజ్ రైలు మార్గం ఒకటి వేయబడుతున్నది. భారతప్రధాని నెహ్రూ నేటిఉదయం పలుగుతో మొదటిగడ్డ ఎత్తి నిర్మాణానికి ప్రారంభోత్సవం చేశారు.

ఈరైలుమార్గం వల్ల కొచిన్ రేవు మొదలుకుని త్రివేంద్రంవరకూ పరిపరి రైలు రవాణాసౌకర్యాలు ఏర్పడతవి. ప్రస్తుతం మద్రాసుమంచి పళ్లిమార్గం కొయిలోన్‌నుంచి దక్షిణంగా త్రివేంద్రానికి వెడుతున్నది. దీనిని నిర్మించటానికి దాదాపుగా 5½ కోట్ల రూపాయలు అవుతుంది 42 పెద్దవంతెనలూ, మొత్తం పెయ్యి అడుగుల పొడుగువున్న రెండు సారంగాలనూ నిర్మించవలసి వుంటుంది. 41 లక్షల మంది ప్రజలకు ఉపయోగిస్తుంది. ఈ ప్రాంతంలో మోరికి మోపవైట్, ఇలిమిసైట్, బర్కాక్కైట్ టానియం మొదలైన పరకుల ఎగుమతికి తోడ్పడుతుంది" అని ఫెడరన్ రైల్వే జనరల్ మానేజరు శ్రీ. ఆర్. రామానుజం వివరించారు.

కాంగ్రెస్ బాధ్యత

నెహ్రూ వివరణ

కేరళ కాంగ్రెస్‌వాదుల సభలో అధ్యక్షుని హితబోధ

ఎర్నాకులం, డిసెంబరు 23 భారత దేశాన్ని రాజకీయమైన అంతిస్థునుంచి, మనోమయమైదిట్టేన్నీ, విజ్ఞానమయమైనట్టేన్నీ స్థాయికి తీసుకుపోవలసిన బాధ్యత కాంగ్రెసు మహాసంస్థ మీద వున్నదని, ఈ విధంగా చారిత్రకమైన మహాకార్యం ఒక్క కాంగ్రెసు మహాసంస్థకే ఈ దేశంలో సాధ్యమైనదని అని ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నేడిచ్చిన ప్రకటించారు. ఈ మహాకార్యాన్ని ఈ దేశంలో ఒక్క కాంగ్రెసు తప్ప మరి ఏ పార్టీగాని, మరి ఏ వర్గంగాని సాధించలేదని, కాంగ్రెసు అన్నదే లేకపోతే, ఈ పాటికి ఈ దేశం ఛిన్నాభిన్నం అయివుండేదని గూడా ఆయన ఈ సందర్భంలో స్పష్టం చేశారు.

కమ్యూనిజము, కమ్యూనలిజం, ఇట్టి వాటిని గూడా నెహ్రూ ఈసందర్భంలో విమర్శించారు. కులతత్వం, మతతత్వం ఇవి పూర్తిగా అభివృద్ధిరోధకమైనవి. ఇండియా అధ్యక్షపదవికి ముఖ్యకారణాలు ఏమిటో వాటికి ఇవి బలం చేకూరుస్తున్నాయి. అంతేకాక జాతివిముక్తతకు ఈ రెండు తత్వాలు అవరోధాలుగా గూడా వున్నాయి అని ఆయన అన్నారు.

కమ్యూనిజం గురించి మాట్లాడుతూ, పండిట్ నెహ్రూ ఇండియన్ కమ్యూనిస్టుపార్టీ కార్యకలాపాలను ప్రధానితీవ్రంగా విమర్శించారు. ఇండియా ముందు సంపూర్ణంగా వాళనంచేసి, అ వాళనంలోంచి ఏదో మంచి తేగలమన్న భావంలోపడి వీరు కొట్టుకుంటున్నారు. అర్థికంగా ఈ కమ్యూనిస్టులు చెప్పే సిద్ధాంతంలో కొంత మంచి వుంది. కాని దాన్ని ఆచరణలో పెడుతున్నామని కమ్యూనిస్టులు చేస్తున్న పనులుమాత్రం దేశాన్ని వాళనంచేసేవిగాను, ఛిన్నాభిన్నంచేసేవిగాను వుంటున్నాయి అని ఆయన విశదం చేశారు.

ప్రధానమంత్రి నెహ్రూ నేడు ఒక ప్రత్యేక విమానంలో ఢిల్లీనుంచి ఇచ్చటకు వచ్చారు. తిరువాంకూరు కొచ్చిన్ రాజప్రముఖ్, కొచ్చిన్ మహారాజా, ఇంకా ఇతరులు ఆయనకు విమానాశ్రయంలో స్వాగతం ఇచ్చారు. నెహ్రూతో గూడా ఈవిమానంలో రైలుమార్గాల మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, రైలుమార్గాల డిప్యూటీమంత్రి శ్రీ ఓ. వి. అళగేసన్, శ్రీమతి ఇందిరాగాంధి. ఆవెనుకమారుగట్లు వచ్చారు ఇచ్చటవున్న నాకాబలదళంవారు నెహ్రూకు గౌరవాభివందనం చేశారు. అనంతరం రాజప్రముఖుప్రధానమంత్రిని రాష్ట్రముఖ్యమంత్రికి, ఇతర మంత్రులకు పరిచయం చేశారు.

విమానాశ్రయంలో తనకు స్వాగతం ఇవ్వడానికి వచ్చిన అందరిని పలకరించిన అనంతరం నెహ్రూ రాజప్రముఖ్‌తోసహా కారులో బయలుదేరి ప్రభుత్వాతిథిగృహానికి తరలివెళ్లారు ఈపర్యటన సందర్భంలో నెహ్రూ ఈ గృహంలో నే విడిదిచేస్తారు. ఈఅతిథిగృహంలో రాజప్రముఖ్ నేటిసాయంత్రము నెహ్రూకు విందు ఇచ్చారు. ఈ విందుకు కొచ్చిన్ మహారాజా, కొచ్చిన్-తిరువాన్కూరు మంత్రులు. పల్లద్దోల్‌కరి హాజరైనారు. విమానాశ్రయంనుంచి అతిథిగృహందాకా 8 మైళ్ల మార్గమున్నూ జనం, రోడ్డు అటు అటు బారులుతీరి ప్రధాని దర్శనంకోసం నిలబడి జయజయధ్వానాలు చేశారు. వారి పంతోషాన్ని ఆమోదిస్తూ నెహ్రూకూ ఈవసతి గృహాన్ని చేరుకున్నారు.

ఈ సందర్భంలో తన్ను కలుసుకొన్న పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ నెహ్రూ, కాంగ్రెస్ సంస్థను గూర్చి, పంచవర్షప్రణాళికను గూర్చి మాట్లాడారు, ప్రభుత్వోద్యోగులల్లో అవినీతిని గురించిన ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఇండియాలో ఈ ఉద్యోగి బృందాన్ని, సరియైన మార్గంలో వుంచవలసిన అవసరం వున్నదని నెహ్రూ అన్నారు. ప్రభుత్వోద్యోగులేమి, కాంగ్రెస్‌వాదులేమి, అవినీతి కార్యాలకు ఒడిగట్టకుండా శీలరక్షణ చేసుకోవాలి. ఇతర దేశాల్లోకంటే, ఈ మర్యాదను మనదేశంలో ఉద్యోగులు ఎక్కువగా పాటించవలసి వుంది కాంగ్రెస్‌వాదులు ప్రభుత్వాల్లో వున్న వారేమి, పార్టీలో పని చేస్తున్నవారేమి, ఈ విషయాన్ని గూర్చి ఎక్కువ శ్రద్ధ చూపవలసి వుంది, అని నెహ్రూ అన్నారు. ప్రభుత్వోద్యోగులలో కొంత అవినీతి వున్న మాట నిజమని, దాన్ని కడిగివేయడానికి ప్రభుత్వం బాగా కృషి చేస్తున్నదని ప్రధానమంత్రి చెప్పారు.

ఈ సందర్భంలో ఆయన హాస్యోక్తిగా ఇండియాలో ప్రతి వ్యక్తిగ్రంథాన్ను ఆడపాలు ఎక్కువగా వున్నదన్నారు. ముఖ్యంగా మన దేశస్థులు ఒకరి చెవిని మరొకరు కొరుక్కుంటూ వుండటం చూస్తే, ఇది వ్యక్తం అవుతుందని, ఇటువంటి చెవి ఊదుడు పద్ధతులవల్ల, గోరంత అవినీతి వుంటే, అది కొండంతగా వున్నట్లు ప్రచారం అవుతున్నదని ఆయనఅన్నారు. అవినీతి గురించి వచ్చిన ప్రతి ఫిర్యాదును ప్రభుత్వం పరిశీలించి, విచారిస్తున్నదని చెప్పారు. అదికాక ఇతర దేశాలతో పోల్చిచూస్తే, మన దేశమే చాలా బయంగా కన్పిస్తుందని ఉద్యోగులే ఎంతో బయమని పిస్తారు అనిగూడా అన్నారు. ప్రభుత్వోద్యోగులు ఎక్కువ నీతిపరులుగా వుండే దేశాలు కొన్ని వున్నాయి. ఇంగ్లండు, స్కాండినేవియన్ దేశాలు అట్టివి. ఆ దేశాలను మినహాయిస్తే, ఇండియాయే తక్కిన అన్ని ప్రపంచ రాజ్యాలకన్నా ఈవిషయంలో ఎంతో మెరుగు. అతిక్కిన అన్ని దేశాల్లో కంటే మన దేశం ఉద్యోగులు ఎంతో నీతిపరులు అని నెహ్రూ వివరించారు

నెహ్రూ తన ఈ సందర్భంలో పంచవర్ష ప్రణాళికయొక్క ప్రాశస్త్యాన్నిగూడా వివరించారు ఈ ప్రణాళిక యోగ్యతలు ఏమిటో పేర్కొన్నారు. (1) దేశంలో ప్రతిఒక్క భాగాన్ని దృష్టిలో వుంచుకొని, దేశం అంతా సమస్యలను పరిష్కరించడానికి ఈ ప్రణాళిక ప్రయత్నిస్తున్నది. అదికాక ఇట్లా జరగడానికి ఇదే ప్రథమం (2) దేశాభివృద్ధికి పనికివచ్చే సంపదలు ఎన్ని వున్నాయో, ఏ విధంగా వున్నాయో గూడా తేల్చడానికి ఈ ప్రణాళికలో నే ప్రథమ ప్రయత్నం జరిగింది ఇది చాలా ముఖ్యమైన విషయం. ఆ సంపదలు ఏమిటో తెలుసుకోకుండా, అభివృద్ధి కార్యాలకు పూనుకోవడం ఎట్లా? మనబలం ఏమిటో, మనశక్తి ఏమిటో, మనసంపదలు ఏమిటో తెలుసుకుంటేనే, మనం ఏమి చేయడానికిగాని, ఆలోచన కుదరదు అపనిగూడా ఈ ప్రణాళిక చేసింది. (3) దేశంయొక్క సంపదలలోకల్లా మనుష్యసంపద ప్రసిద్ధమైంది. దీన్ని తేల్చడం అంతా తేలిక పనికాదు. దేశంలో స్త్రీలను, పురుషులు, ఈ ప్రణాళికను అమలు జరిపేందుకు ఉత్సుకులయ్యేటట్లు చూడాలి. అంటే ప్రజల సహకారం యీ ప్రణాళిక విజయానికి అవసరం. అంటే ఈ ప్రణాళికయందు ప్రజలకు ఉత్సాహం; దీన్ని అమలు జరపడానికి అయిన ఆసక్తి, వీటిని ప్రజలలో ఉద్దీపింపజేయాలి. మరి ఆ పనిని చేయగల్గింది ఒక్క రాజకీయ పక్షాలే (4) ఈ ప్రణాళికలో వున్న ఇంకో ఘనత ఏమిటంటే, భారతదేశం సర్వతోముఖాభివృద్ధికి వాస్తవికమైన దృష్టితో, యీ ప్రణాళికలో ప్రథమతః ప్రయత్నం జరుగుతున్నది ఇంతవరకు ఇట్టి ప్రయత్నం ఈ దేశంలో యెన్నడూ జరగలేదు. దేశంలో ఏమిచేయడానికైనా అవసరమైన సమాచారాన్నంతా ఈ ప్లానింగ్ కమిషన్ సేకరించింది ఇంతవరకు ఈ ప్లానును రచించడానికి జరిగిన కృషినంతా మాచుకుంటే, ఈ సారి తయారు అయ్యే ప్రణాళిక ఇప్పటిదానికన్నా తప్పకుండా ఎంతో బాగుంటుందని అనిపిస్తున్నది. ఇంకో మూడేళ్లలో దాన్ని తయారు చేసి, అమలుపరచడానికి అంతా సిద్ధం చేయవలసిగూడా వుంటుంది. ఇప్పుడు ఈ ప్రణాళికను అమలు జరపడం మూలంగా వచ్చిన అనుభవజ్ఞానంచేత, ఆ రెండో ప్రణాళిక, ఎంతో మేలుగా, తయారవుతుంది. అదికాక, ఇట్టి ప్రణాళికలను తయారు చేయడానికి పూనుకున్నప్పుడు ఆదిలో కొంతకష్టం తప్పదు. ఎందుచేతనంటే, కావలసిన సమాచారం అంగబాటులో వుండడం 'ఆ' దగ్గరనుంచి 'క్ష' దాకా ఆ సమాచారాన్ని పోగుచేసుకోవాలి. అట్టి విషయాల నన్నింటిని దృష్టిలో పెట్టుకుంటూస్తే, మన పంచవర్ష ప్రణాళిక, యోగ్యమైనదని ఖచ్చితంగా తేలుతోంది.

ఒక ప్రణాళిక తయారుచేసిన తర్వాత, దాన్ని అమలుజరపడం ఒక ముఖ్యమైన కార్యం. మనకు వున్న సంపదలు పరిమితమైనవి గాబట్టి, ఏ పని ముందు జరగాలో, ఏపని తర్వాత జరపవచ్చో, తేల్చుకోవలసిన అవసరం గూడా కల్గుతున్నది. ఏకోవిధంగా ఈ ప్రణాళికను ముందు అమలుజరిపి తీరాలి. ఒకసారి పని ప్రారంభం అయిన తర్వాత, ముందు ముందు దేశం యొక్క అభివృద్ధికి ఈ పునాదులమీద గట్టి ప్రయత్నం చేసే వీలు కల్గుతుంది. పని త్వరగా జరిగేఅవకాశం లభిస్తుంది, ప్రస్తుతంమాత్రం అట్టి సత్వరాభివృద్ధి కన్పించమంటే కన్పించదు

అదీకాక, మన దేశంలో జరిగిన దానికి, జరుగుతున్నదానికి, ఇతర అగ్నేయఆసియారాజ్యాలలో జరిగిన పనులకు, జరుగుతున్న పనులకు ఏమీ సంబంధంలేదు. మన పనికి, వారిపనులకుఅసలు పోలికేలేదు. ఇండియా అంటే ఏమిటో ఇండియా ఏమిచేస్తున్నదో, పరిగ్గా తెలుసుకోవాలన్నా, అర్థంకావాలన్నా, దేశంలో కూర్చుని చూస్తే పరిపోదు. ఒక్కసారి విదేశాలకు వెళ్లి, అప్పుడు ఇండియాలో జరుగుతున్న పనులను, అప్పటి పనులతో పోల్చి చూచుకోవాలి. అమెరికాకు, బ్రిటన్‌కు, ఇంకా ఇతర దేశాలకు వెళ్లి, మనం మనదేశంలో మహాఘనంగా పని చేస్తున్నామన్న ధీమాతో ఆనందంతో తిరిగివచ్చిన వారిని అనేకమందిని నేను చూచాను. అనేకమందే కాదు, అట్లావెళ్లిన వచ్చినవారి అందరి భావాలు అట్లాగేవున్నాయి. ఎక్కడికి కదలక, ఇండియాలోనే కూర్చుండేవారికి ఒకరిని ఒకరు తిట్టుకోవడం, ఒకరిని ఒకరు దిగజారుచుకోవడం తప్ప ఇంకా ఏమీ తెలియవు అదీకాక దేశంలో ఏప్రాంతం ప్రజలు ఆ ప్రాంతమేగాని, ఇతరప్రాంతాల సంగతి ఏమిటో గూడా తెలియజాలకుండా వున్నారు. అట్టి జారి విధేను దేశంలో అన్నిభాగాలను ఒక్కసారిచూచి రావలసిందని కోరుతున్నాను. అప్పుడు దేశం అంటే ఏమిటో, ఇంకా బాగా అర్థమౌతుంది. ఎచ్చట ఏమి ఏమి పనులు జరుగుతున్నది అర్థం అవుతుంది. దేశం ఏకదేశమైన విషయంగా కాక, విస్తృతంగా కన్పిస్తుంది. ఇదంతా చూస్తే, ఇండియా అంత ధవళంతమైన దేశం కాదని, ఈ పంచవర్ష ప్రణాళికవల్ల దేశాన్ని వారిద్వారం నుంచి, పొభాగ్యానికి తీసుకపోవటానికి గట్టి ప్రయత్నం జరుగుతున్నదని స్పష్టంగా అర్థం అవుతుంది, తిరతిరాలుగా ఈ దేశంలో అశేషప్రజానీకం దారిద్ర్యంలోపడి మాడిమాడి పోతున్నారు ఇప్పుడు వారిని అభ్యున్నతికి తార్చడానికి, వారికి అభ్యున్నతిని క్రమంగా సమకూర్చడానికి ప్రయత్నం జరగడం, ఆ ప్రయత్నం జరుగుతూవుండగా చూడటం, ఎవరికైనా ఆనందాన్నీళ్ళ కల్గిస్తుంది, ఎవరికైనా హృదయోన్మీలనాన్ని కల్గిస్తుంది.

ఇంతపని జరగాలంటే, దేశం ఛిన్నాభిన్నం కాకుండా ముందు చూచుకోవాలి అట్టికార్యం తీ దేశంలో ఒక్క కాంగ్రెసుకు తప్పమరెవ్వరికి సాధ్యమైనపనిగాదు. దేశం ఏకంగా ఉండాలంటే దేశం ఛిన్నాభిన్నంకాకుండా వుండాలంటే, కాంగ్రెసు చారిత్రకమైన తనపాత్రను సుష్ఠుగా నిర్వహించవలసివుంది. కాంగ్రెసుపార్టీ దేశంలో వికసుత్యాన్ని పెంపొందించడానికి దేశం వికసుత్యాన్ని పెంపొందించడానికి కృషి పలుపుకుంటూ పోవలసివుంది. ఈవిధ్యతకు భంగంవస్తే, ఇంకా ఏపని జరగదు అన్ని అరంభాలు చేలపాలైపోతాయి.

'రాష్ట్రసాధనకు ఇకప్రాయోపవేశాలు అనవసరం'

ప్రారంభించినవారు వెంటనే విరమించాలని స్వామి సీతారాం విజ్ఞప్తి

గుంటూరు, డిసెంబరు 20. ఆంధ్ర రాష్ట్రం విషయమై ప్రధాని నెహ్రూ యిటీవలచేసిన ప్రకటనదృష్ట్యా రాష్ట్ర సాధనకై ఇకముందెవ్వరూ నిరాహార దీక్ష సాగించ అవసరంలేదని స్వామి సీతారాం యీ వేళ ఒక ప్రకటన చేశారు త్రోత్తిగాయేర్పడనున్న ఆంధ్రరాష్ట్రం తెలుగు ఆయ్యయాలను పరిశీలించి ఖర్చులనుతగ్గించి, విక్రయసుంకం వల్ల ప్రభుత్వానికి లభించే ఆదాయంలో పెరిపాలన సాగించడానికగల అవకాశాలను పరిశీలించడానికి కొక సంఘాన్ని తక్షణం నియమించాలనీ, శ్రీరాములు గారి సంస్మరణ చిహ్నంగా యీ నెల 27 వ ఆంధ్రులందరు ఉపవాసం వుండాలనీకూడా స్వామి సీతారాంగారన్నారు. ఆంధ్రరాష్ట్రసిద్ధికై ప్రాయోపవేశం చెయ్యడానికిముందుకువస్తున్న యువకులనాయన ప్రశంసిస్తూ ప్రస్తుతం అటువంటిదీక్షకు పూనుకోవద్దని ఆయన యువకుల బతిమాలిస్తున్నాడు.

శ్రీ సుబ్బరాజుగారి ప్రాయోపవేశ విరమణ

భీమవరం, డిసెంబరు 24: ఇప్పటికి ఆరురోజులనుంచి సత్యనారాంధ్రరాష్ట్ర సిద్ధికై ప్రాయోపవేశదీక్ష పూనిన్నున్న శ్రీ సామర్లకోట సుబ్బరాజుగారు స్వామి సీతారాం సూచనల ననుసరించి నిన్న సాయంకాలం నిరాహారదీక్ష విరమించారు. (స్వ. వి.)

తెనాలి విద్యార్థుల ప్రాయోపవేశం

కాల్బులపట్ల నిరసనగా సమ్మె

తెనాలి, డిసెంబరు 20: తమతోటి విద్యార్థులు ఆంధ్ర రాష్ట్రార్థ్యమం సందర్భంలో పోలీసు కాల్బులపట్ల గురయినందుకు ఆయా విద్యార్థులపట్ల హానుభూతిగా, కాల్బులపట్ల నిరసనగా తెనాలికాలేజి విద్యార్థులు సమ్మె చేయగా కళాశాలాధికారులు కాలేజికి సెలవులు ప్రకటించారు. ఆదే రోజు సాయంకాలం విద్యార్థులు బహిరంగ సభ జరిపినరోజున 12 మంది తొప్పున వారంరోజులపాటు నిరాహార దీక్ష పాగించాలని తీర్మానించారు ప్రస్తుతం శ్రీయుతులు డి. పోతిరాజు, కె. బసవపున్నయ్య, ఎన్. హనుమంతరావు, డి. వెంకట్రాఘవయ్య, ఎమ్. ఆర్. అంజనేయులు, ఆర్. కామేశ్వరరావు, కె. వెంకటేశ్వరరావు, సి. హెచ్. శ్రీరామమూర్తి, వెంకటరామరుద్రి, వి. జి. కృష్ణప్రసాద్ టి. వి. నరసింహారావు, టి. రాధాకృష్ణమూర్తి కె. ఆర్. రెడ్డిగారలు మొదట జట్టుగా నిరాహార దీక్ష పాగిస్తున్నారు. (స్వ. వి.)

ఒక్కొక్కటీ పొడ తూగే టొమాటాలు

బెంగుళూరులో ప్రదర్శనం

బెంగుళూరు, డిసెంబర్ 24. క్రిస్మస్ సందర్భంగ సుందరంగా ఇక్కడి కబిల్ స్టేడియంలో ఏర్పాటైన వార్షిక ప్రదర్శనలో ప్రదర్శనకు పెట్టిన టమాటాలు పడిపోయినట్లుతూగే టొమాటాలూ, ఒక్కొక్కటీ 9 సేర్లు తూగే బీటురూటు దుంపలూ, అయిదేసి పౌనుల కాలీఫ్లవరులూ పేటే ఉదయం ప్రజలను ఆమితంగా ఆకర్షించాయి. కేలా రుగా వచ్చిన జనం ఈవింత కాయగూరలను చూచి విస్తుపోయారు. ఇవన్నీ బెంగుళూరు జిల్లాపరిషత్తుల్లో తోటల్లో పండించినవే.

ఖమ్మం స్టేషనులో హమాలీల సమ్మె

ఖమ్మం మెట్టు, డిసెంబరు 24: రైల్వే స్టేషను హమాలీలు నిన్నటినుంచి సమ్మెచేస్తున్నారు. నిర్ణీత మైన రేట్లకన్నా హెచ్చు రేట్లు ఇవ్వాలని హమాలీలు కోరారు. ప్రస్తుత ఆర్థిక మాంద్యంవల్ల స్థానిక వర్తకులు హెచ్చు రేట్లు ఇవ్వడానికి నిరాకరించారు. నిర్ణీతమైన రేట్

రాష్ట్రపండిత పరిషత్తు కర్తవ్యం

కొన్ని సూచనలు

మొన్నటి, డిసెంబరు 14 · రాష్ట్రీయ మహోపాధ్యాయ పండిత పరిషత్తువారికి ప్రతిపాదన సూచనలుచేస్తూ - ఇక్కడి సంస్కృతాంధ్ర కళాశాల ప్రధానాంధ్రోపన్యాసకులు శ్రీ పట్లమూడి కృష్ణమూర్తి పాలకృష్ణయ్యగారు ఈ నెల 14 వ తేదీన ఒక ప్రకటన చేశారు.

"మన ఆంధ్రరాష్ట్రావాంధ తీర్థ పండార్పి ఫలోన్ముఖానికి వచ్చిన సమయంలో "ఆంధ్ర భాషా సమితి" లందరూ ఒకచోట సమావేశ పడడం చాలా అభినందనీయమే కాకుండా అత్యావశ్యకమయింది కూడా.

"ఇప్పుడు సమావేశం కాబోతున్న పండిత పరిషత్తువారికి—"పండితులు పేరిలో" మొదలైన విషయాలు లటుండగా తమ్మిన్ని మెలకువలో పరిశీలించి పరిగ్రహించ వలసిందిగా కోరుతూ కొన్ని సూచనలు చేస్తున్నాను.

"భాషాప్రవీణ" మొదలైన పండిత పరీక్షలలో "ముద్రణలో లేక యున్నవి" అంటూ పడివా లభించని గ్రంథాలను యూనివర్సిటీవారు ముద్రించడమో పట్టి గ్రంథాలు కోర్సులో పెట్టకుండా వుండడమో జరిగేటట్లు చేయడానికి రాయబారాలు వెళ్ళడానికి ఒక పుస్తక సంఘాన్ని నిర్మించాలి.

"మన పండితులకు ప్రాపంచిక పరిజ్ఞానం చాలా అలస్యంగా అలవడుతున్నది. దీనికి కారణం మనం చదివే పాఠ్యగ్రంథాలలో ఒక్కటి కూడా ప్రాపంచికాదివిషయాలకు సన్నిహితమైనది లేకపోవడమే. అందుకు తగిన పాఠ్యభాగాలు ప్రవేశపెట్టడానికి యూనివర్సిటీవారి అభ్యర్థించాలి.

"ఆంధ్రా యూనివర్సిటీలో రద్దు చేసిన ప్రత్యేక పరిశోధన సంస్కృతి శాఖను పునఃప్రారంభం చేయించడానికి రాయబారం వెళ్ళాలి

"మన ప్రాచీన ఆంధ్రగ్రంథాలు కొన్ని పునర్ముద్రితాలయే టప్పుడు కొంతమంది పెద్దలతో పీఠికలు వ్రాయించుకున్నారు. ఆ పీఠికలలో అసంబద్ధాలయిన విషయాలు కూడా వెనుకంజలేకుండా కొంతమంది వ్రాస్తున్నారు.

"కొన్నిచోట్లల్లో పీఠికలు గ్రంథం వున్నప్పటికాలం వుంటాయి. కాని యే పరిశోధకుడో యే విఘ్నకుడో వాటిని ఖండిస్తే అది యే పత్రికలోనో పడివుంటాయి. కాబట్టి పీఠికలలో భాషాసమయకమైన అసంబద్ధ విషయాలను మరి ముద్రణలో తొలగించడానికి తగిన ఒత్తిడిని పండితవర్గం తెస్తూ మన భాషకు రక్షగా నిలవాలి. పండితుల చుట్టూ పిల్లలు చేరుతారు. కారణం "మన మాతృభాషా పండితులు చనువుగా వుంటారు" అనే దృష్టి పిల్లల కుండడమే. పిల్లలందరూ మన పండితులవల్లకే స్వయమైన భావి భారత పౌరులవడానికి కవకాశాలు చాలా వున్నాయి. ఈవాటి ఆర్థికాది దుర్వ్యవస్థలలో భవిష్యత్తులో మన బాటరు పవ్యమైన పౌరులవడానికి తగిన అవకాశాలు తక్కువ. స్వాధీనపు పిల్లలను పెంచే విషయం నైతికశక్తిని క్రమశిక్షణను పెంపొందించే విషయాలలో తలితండ్రులు బొత్తిగా శ్రద్ధతీసుకోనే పాట్లు కరువయ్యారు. అందువల్ల మన తెలుగుపిల్లలను మనం దిద్దుకోడానికి తెలుగుపండితులు ఒక విశిష్ట మార్గాన్ని అనుసరించడానికి తగు ప్రణాళికను నిర్దేశం చేసుకుని పండితులకున్న విశాల హృదయాలను దృక్పథాలను విరూపించి దేశభక్తిని ప్రకటించాలి ఈ విషయాలన్నింటిని పాఠ్యాంగా పండితపరిషత్తు చర్చించి తగు రీతిగా కార్యరూపంలో బయటపెట్టడానికి సంపూర్ణంగా ప్రయత్నిస్తుందని ఆశిస్తున్నాను."

నర్సాపురం తాలూకాలో యెన్నికలు

నర్సాపురం, డిసెంబరు 21: ఈ తాలూకాలో నిడిగారపల్లి, తిల్లపూడి, శేరపాలెం మైనరు పంచాయతీ యెన్నికలు ఈ నెల 15, 17, 19 తేదీలలో జరిగినవి. నిడిగారపల్లి పంచాయతీకి శ్రీ ఇరాఘవులుగారు అధ్యక్షుడుగాను శ్రీ యాకుబు ఎస్. సూర్యనారాయణరాజు, టి. వెంకటనారాయణ, టి. సత్యం, పి. వెంకన్న, ఎమ్. రంగన్న, జి సుబ్రహ్మణ్యం గారలు సభ్యులుగాను, ఏకగ్రీవంగా యెన్నికయినారు తిల్లపూడి పంచాయతీకి శ్రీ ఎస్. శ్రీరాములుగారు అధ్యక్షులుగాను, ఎస్. పురుషోత్తం, ఎస్. బై. నరసింహారావు, ఎస్. బసవయ్య, డి. వెంకన్న, డి భగీరథి, ఇ. వీరాస్వామిగారలు సభ్యులుగాను ఎన్నికయినారు. శేరిపాలెం పంచాయతీకి శ్రీ కె. జోతిరాజుగారు అధ్యక్షుడుగాను, ఎస్. వెంకటరత్నం, కె. సత్యనారాయణమూర్తి, బి బ్రహ్మం, ఎస్. వెంకన్న, జి పద్మరాజు, టి. వీరస్వామిగారలు సభ్యులుగాను ఎన్నికయినారు. స్వ.వి.

అఖిలభారత ఖాదీ స్వదేశీ ప్రదర్శనం లలిత కళాశాఖ

అఖిలభారత ఖాదీ స్వదేశీ పారిశ్రామిక ప్రదర్శనం లలితకళా, పురావస్తుశాఖ ప్రారంభోత్సవమును మదరాసు గవర్నరుగారు శ్రీ శ్రీ ప్రకాశగారు రేపు 26 వ తేదీ ఉ. 10 గం లేనాపేట కాంగ్రెస్ గ్రౌండ్సులో జరుపుతారు.

శ్రీ పొట్టి శ్రీరాములుగారికి ఢిల్లీ ఆంధ్రుల అశ్రుతర్పణ: సంతాప సభలో ప్రసంగిస్తున్న శ్రీయస్. జి. రంగా.

"మద్రాసువిషయమై మన అభిప్రాయాలను న్యాయమూర్తి వెంఛూకు తెలుపుదాం"

తమిళ సోదరుల మనస్సు కష్టపెట్టవద్దని' ప్రకాశంగారి ఉద్బోధ

మదరాసు డిసెంబరు 28: ఆంధ్ర కార్యాచరణ సంఘ అధ్యక్షుడు శ్రీ టి ప్రకాశంపంతులు ఈ క్రింది ప్రకటన జారీచేశారు:

"మదరాసులో వున్నటువంటి ఆంధ్ర కార్యాచరణ సంఘసభ్యులతో సంప్రదించిన అనంతరం మదరాసులోనూ, ఇంకా ఇతర తెలుగు మాట్లాడే ప్రజలను ఉద్దేశించి ఈ ప్రకటనను జారీ చేస్తున్నాను.

ప్రధానమంత్రి నెహ్రూ ఆంధ్ర రాష్ట్ర నిర్మాణము గురించి ప్రకటించిన ప్రభుత్వవిధానమును కార్యాచరణ సంఘంవారు అదివరకే తిరస్కరించి వున్నారు: ప్రధానమంత్రి, ప్రకటనలో మాటల, సంబర్భమేమి, ఆ ప్రకటన చేసినప్పుడు ఢిల్లీలోవున్న కొందరి ఆంధ్రులు వెల్లడించిన అభిప్రాయాల వల్ల నేమి ఇందులో కొన్ని విషయాలు ఇంకా తేలవలసినవి వున్నాయని తేలుతున్నది. అట్టి విషయాలను గురించి న్యాయమూర్తి వాంఛూతో చెప్పబోవచ్చును. మదరాసు నగరాన్ని దాని పరిసర ప్రాంతాలతో కలిపి కేంద్ర పాలిత రాష్ట్రంగా ఏర్పరచటం ఆంధ్ర రాష్ట్రావతరణతో పాటేజరపటం పుచి తిమని మన న్యాయాధ్యక్షులు వాంఛూకు నచ్చచెప్పి వప్పించగల పావకాశం కూడా కొంత కనిపిస్తున్నది. ఇంతి వున్నప్పటికీ మా కార్యాచరణ సంఘం నెహ్రూ ప్రకటించిన ప్రభుత్వ విధానాన్ని ప్రతిఘటించటం లేదని ఎవ్వరూ అనుకోకూడదు. ఆ సంఘం ఆ విధానాన్ని ప్రతిఘటిస్తూ నేవుంది.

ఆంధ్రరాష్ట్రం విషయంలో మద్రాసు ప్రభుత్వము, ఇండియా ప్రభుత్వము అనుసరించిన విధానాన్ని మేము తీవ్రముగా ప్రతిఘటిస్తూ నేవున్నాము. అయినా మా యీ ప్రతిఘటనను మాచి తిమిళు లెవరూ కష్టం కలిగించకుండా వుండాలని అత్రం కోరుచున్నాము. అందువల్లనే మా అభిప్రాయం, ఏ మిత్రవ్యా॥ వాంఛూముందు మాత్రమే చెప్పకుంటాము.

ఈ విషయంలో ఆంధ్రదేశంలో అన్ని వరాలవారున్నూ అన్ని పార్టీల వారున్నూ మా అందరితో సంకీర్తనించి మా వాదానికి తిరుగులేని బలము, చేకూర్చగలరని ఆశిస్తూవున్నాము. ఆంధ్ర రాష్ట్ర నిర్మాణం మాకు ఇష్టంలేని విషయం కాదు. ఎందుకు మేము వ్యతిరేకులమన్నూ కాదు. ఆయితే ఆంధ్రరాష్ట్రంతోపాటే మదరాసు దాని పరిసర ప్రాంతాలను కలిపి కేంద్ర పాలిత రాష్ట్రముగ చేయాలని కూడా మేము కోరుతున్నాము అంటే ఆంధ్ర రాష్ట్రాన్ని నిర్మిస్తున్నప్పుడే మదరాసునుకూడా కేంద్రపాలిత రాష్ట్రముగ నిర్మించాలని మేము పట్టుబడుతున్నాము. ఇట్లాచేయడము ఆంధ్రులకే చాల మేలు కలుగుతుందనికూడ మేము భావిస్తున్నాము. తిమిళపోదరులు నిర్మమకారముతోనూ, ఆ వేళరహితిమ్మగను మాయీవాదాన్ని పరిశీలించగలరని కూడ భావిస్తున్నాను. మావాదములో ఎంతో హేతుజ్ఞానంవుంది. దాన్ని తిమిళపోదరులు పరిశీలించి ఈ విషయంలో మాతో అంగీకరించివట్లయితే ఆంధ్రరాష్ట్రం విడిపోయిన అనంతరం కూడ మంచితనము, స్నేహము అన్నీ ఈఅందరిమధ్య పెంపొందే పావకాశం కలుగుతుంది.

మదరాసుప్రభుత్వం తెలుగు జిల్లాలలో ప్రదర్శనములను వాటినిచూచి 144శెక్షన్ అమలుజరుపుట శోచనీయం, ఇటువంటి ప్రదర్శనము అవి చూడటం వారికి ఈవాటికి అలవాటు అయ్యేవుంటుంది. కాని ఇట్టిపనిచేసి ప్రజలను రెచ్చగొట్టడం బాగుండలేదని మా భావము. అందువల్ల ఈ 144 శెక్షన్‌ను ఉపసంహరించుకొని ప్రభుత్వం ప్రజల భావాలను తృప్తిపరచాలని కోరుతున్నాను.

మద్రాసు ప్రత్యేక రాష్ట్రం చేయాలి

శ్రీకోటిరెడ్డిగారి ప్రకటన

కడప డిసెంబరు 22: ఆంధ్రరాష్ట్రం విషయమై ప్రధాని నెహ్రూ యిటీవల చేసిన ప్రకటనలో మద్రాసు నగరం విషయం ప్రస్తావించబడక పోవడం వల్ల ముఖ్యంగా రాయలసీమ ప్రజలకు దానివల్ల కలుగవలసినంత సంతోషం కల్గుగలేదని కేవలం ఆంధ్రరాష్ట్రం కోసమేగాక మద్రాసు నగరం కొరకు కూడా శ్రీపొట్టి శ్రీరాములుగారు ప్రాణాలర్పించారనీ, ఆయన ఆశయాలను నెహ్రూప్రకటన గుర్తించడంలేదనీ శ్రీకడప కోటిరెడ్డిగారొక ప్రకటన చేస్తున్నారు. నిర్వివాద ప్రాంతాలతో అవగా మద్రాసుతో నిమిత్తం లేకుండా అయితే ఆంధ్ర రాష్ట్రం ఎప్పుడో వచ్చివుండేదని, ఈభాగ్యానికి ఇంత ఆందోళన, శ్రీరాములుగారి వంటి మహనీయుణ్ణి ఆంధ్ర జాతి పోగొట్టుకోవడం మొదలయిన వాటి అవసరమే వుండేదికాదనీ, తమకు మద్రాసు నగరందగ్గరగా వుండడంవల్ల నేమి, భావి ఆంధ్రరాష్ట్రం యొక్క రాజధానికి కోస్తా జిల్లాలలో యొక్కడో యేర్పరచగలరేమోనన్న భయాందోళనల వల్లనేమి రాయలసీమ ప్రజలు మద్రాసు నగరంలేని ఆంధ్రరాష్ట్రానికి అంతి సుముఖంగాలేరనీ, కనీసం మద్రాసు నగరాన్ని కేంద్రప్రభుత్వం అధ్యర్యాన కమిషనర్ రాష్ట్రంగా నైనా నిర్మయించినట్లయితే ఆర్థికవాణిజ్య దృక్పథాల దృష్ట్యా మద్రాసు బొస్న్తత్యానికి ఎంతో తోడ్పడ్డ ఆంధ్రులకు చాలా సంతృప్తికలిగి వుండెదనీ కూడా ఆప్రకటనలో వున్నది తమకివ్వబడ్డ వ్యవధి స్వల్పమే అయినప్పటికీ న్యాయమూర్తి వాంఛూ యీ విషయాలన్నింటినీ సక్రమంగా పరిశీలించి, రాష్ట్రంకోసం ఆత్రపడుతున్న ఆంధ్రులకు మద్రాసునగరం మీదగల న్యాయమైన హక్కులను గుర్తించగలరని శ్రీకోటిరెడ్డిగారు ప్రకటనలో ఆశిస్తున్నారు. (స్వ వి)

లోగడ వలెనే నిర్లక్ష్యం చేయవద్దు

ప్రధాని నెహ్రూకు అభ్యర్థన

వెంకటగిరి, డిసెంబరు 28: ఆంధ్ర రాష్ట్రోద్యమం చరిత్రనువివరిస్తూ మద్రాసు నగరంమీద ఆంధ్రులకుగల హక్కులను స్పష్టీకరిస్తూ లోగడ ధార్ కమిషన్ నివేదికను తిరస్కరించినట్లే న్యాయమూర్తి వాంఛూ నివేదికను కూడా యిప్పుడు తిరస్కరించవద్దని అభ్యర్థిస్తూ ఆంధ్ర రాష్ట్ర కోందీ ప్రచారక మండలి కార్యవర్గ సభ్యులు శ్రీ డి. వెంకటసుబ్బయ్యగారు ప్రధాని నెహ్రూగారికి బహిరంగలేఖ వ్రాశారు

కర్తవ్యం చాలా వున్నది

శ్రీ జి. సి. కొండయ్యగారి ప్రకటన

నెల్లూరు, డిసెంబరు 20: ఆంధ్ర రాష్ట్రోద్యమం పందర్భంలో 58 రోజులు శ్రీరాములుగారు ప్రాయోపవేశం చేసి ప్రాణాలర్పించిన తరువాత నయినా ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి కేంద్రప్రభుత్వం పూనుకోవడంపంతో షించిన్గ విషయమనీ, ఇంతటితో ప్రభుత్వము, ప్రజలు చేయవలసిన పనులు పూర్తికాలేదనీ, కేంద్ర ప్రభుత్వంవారికి ప్రకాశం ప్రభృతులు తమ అభిప్రాయాలను నిష్కర్షగా చెప్పి పరిష్కర్తులు మొదలయిన సమస్యలను పరిష్కరించుకోవాలనటూ మద్రాసు శాసనసభ్యులు శ్రీ జి సి. కొండయ్యగారొక ప్రకటన చేస్తున్నారు.

ప్రపంచ ముస్లిం ఆర్థిక సమావేశం

కైరోలో జరుప ఈజిప్టు నిశ్చయం

కైరో, డిసెం 28: ముస్లిం దేశాల ఆర్థిక సమస్యలను చర్చించే నిమిత్తం వచ్చే సం॥ కైరోలో ప్రపంచ ముస్లిం ఆర్థిక సమావేశాన్ని జరపాలని ఈజిప్టు ఆలోచిస్తున్నట్లు ఆర్థికశాఖ ప్రతినిధి ఒకరు నేడు వెల్లడించారు. ఈ ఏర్పాట్లకై ఒక ఈజిప్టు వ్యాపారస్తుడు నేటి రాత్రి కరాచీకి బయలుదేరాడు.

నెల్లూరులో పోలీసు కాల్పులు

బహింగసభలో ఖండన

నెల్లూరు, డిసెంబరు 20: ఇటీవల యిక్కడ జరిగిన పోలీసు కాల్పులను ఖండిస్తూ 18 వ తేదీన పురమందిరంలో జిల్లాకాంగ్రెసు ప్రజాసోషలిస్టు పార్టీ హిందూమహాసభ, కార్మిక సంఘాల ఆధ్వర్యాన బహిరంగ సభజరిగింది. శ్రీ పైడా సుబ్బరామయ్యగారు అధ్యక్షత వహించారు. శ్రీ వి. రాఘవయ్య, శ్రీధరరావు, యం. వి. సుబ్బారావుగార్లు ప్రసంగించారు. అనంతర శ్రీ పొట్టి శ్రీరాములుగారి నిర్యాణానికి తమ సంతాపం తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతికలగాలని భగవంతుని ప్రార్థిస్తూ, తీర్మానించారు. కాల్పులకు గురి అయిన వారిపట గూడా తమ హానుభూతిని తెలియజేస్తూ యీకాల్పులకు బాధ్యులెవరో విచారించేందుకు గాను ఒకనిష్పక్షపాత విచారణసంఘాన్ని నియమించాలనీ, చనిపోయిన వారి కుటుంబాలకు నష్టపరిహారం యివ్వాలని, ప్రభుత్వాన్ని కోరుతూ మరో తీర్మానం చేశారు

ఈకాల్పులకు బాధ్యులైన వారెవరో తెలుసుకు నేందుకుగాను ప్రభుత్వం వెంటనే కనీస విచారణ పరపాలని శ్రీ పి. రామకోటయ్యగారొక ప్రకటన చేశారు. రాష్ట్రసిద్ధికై బలి అయిన వారిజ్ఞాపకార్థం యేదైనా పెలకొల్పాలని గూడా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఆళవందార్ హత్య కేసు

మరియిద్దరిసాక్షుల వాట్మూలరి

మదరాసు, డిశంబరు 28. ఆళవందార్ ను హత్యచేసినటు పి. పి. మోనన్ దేవకిమీద నేరం ఆరోపింపబడిన కేసులు ప్రాసిక్యూషనుతరపున మరియిద్దరు సాక్షులు రాజధాని ప్రధాన మేజిస్ట్రేటు శ్రీ యం. ఏ. వెంకట్రమణ వాయుడుగారి ఎదుట సాక్ష్యమిచ్చారు

కోర్టులోను ఆవరణమంతటను యిద్దరకన్నదూరి లేనంత జనసమూహం యీవాళ ఉండింది.

సిమెట్రీరోడు నెం 68లో దాదాపు వాలుగేండ్లనుండి కిళ్ళీరుకాణం నిర్వహిస్తున్న ఛోటేభాయి ఉరఫ్ అబ్దుల్ ఖాదర్ అనువతడు తన అంగడి ఎడమ వైపున సైకిలుపాపును, కుడివైపున మోనన్ యింటికివెళ్లే ద్వారం ఉందని చెప్పాడు. మోనన్ ఆయిల్లును ఖాళీ చేసి రోజుకు ముందురోజున మోనన్ ఒక రూపాయియిచ్చి రెండు పింటో బుడ్లు తీసుకవెళ్లాడని పాయంత్రంతిరిగి తను ఆ ఖాళీబుడ్లను అడగ్గా అతను యిచ్చాడని సాక్షి చెప్పాడు. మోనన్ యింటి ఎదురుగానుండే పోడా అంగడిలోకి సహజంగా అతను కొనేవాడని, అయితే ఆరోజు గురువారం అయినందున ఆ అంగడి మూయబడియుండెనని సాక్షి అన్నాడు.

క్రాసుపరీక్షలో తన అంగడి ఎదురుగానున్న హోటలుకూడా ఆరోజు మూసియుండెనని సాక్షి తెలిపాడు.

సిమెట్రీరోడులో నెం 62 గృహంలో క్రింది భాగమునందు పడ్డీవ్యాపారం చేస్తున్న మిసిరిమల్ పావుకొరకు తన అంగడి ఆగృహంలో ఉన్నదని ఉదయం 7 నుండి 11 వరకు, మధ్యాహ్నం 8 నుండి రాత్రి 7-30 వరకు తన అంగడి తెరచియుంటుందని సాక్షి చెప్పాడు.

నేటి విచారణ యింతటితో ముగిసింది.

బాలానంద సంఘం సంతాపం

డిసెంబరు 21 తేదీన ఆంధ్ర బాలానంద సంఘమువారు కుమారి ఎం ఎస్. పత్తల అధ్యక్షతన సభ జరిపి శ్రీ పొట్టి శ్రీరాములుగారి మరణమునకు సంతాపిస్తూ వారి ఆత్మకు శాంతి కలుగుగాక యని ప్రార్థిస్తూ తీర్మానించారు. సభ వారు శ్రీరాములుగారి ఆత్మశాంతికి గాను రెండు నిమిషాలు నిశ్శబ్దముగ నిలుచున్నారు. భజనతో సభ ముగిసింది.

నూలు, వస్త్రి పరిశ్రమ విచారణ సంఘం

విచారణాంశాలపై కేంద్ర ప్రభుత్వ ప్రకటన

మదరాసు, డిసెంబరు 24 ఇండియా ప్రభుత్వం ఏర్పాటుచేసిన కాటన్ టెక్స్‌టైల్ విచారణ సంఘంవారు విచారణ చేయవలసిన అంశాలు గూర్చి నేడు ఒక ప్రకటన చేయబడింది.

ఈ సంఘం క్రిందిపద్యాల ననుసరించి విచారణ జరుగుతుంది —

(1) వస్త్రపరిశ్రమను వివిధరంగాల నిర్మాణం, వ్యవస్థ, కీటని పరిశీలించటం. (2) దేశంలోనూ, ఎగుమతిచేసే దేశాల్లోనూ వస్త్రవినియోగం ఎట్టిది, ఎంతది అనే విషయపరిశీలన. (3) కింది అంశాలను దృష్టిలో పెట్టుకొని వస్త్రోత్పత్తిలోగాను మూడు రంగాలను ఎంతవరకు ఉపయోగించుకోవచ్చు అనే విషయాన్ని, వీలైతే, నిర్ణయించటం.

(అ) దేశంలో వినియోగానికి సరసధరలకు బట్టను సప్లయి చేయటం (ఆ) ఎగుమతి వ్యాపారాన్ని పాధ్యమైనంతి అధికతమంగా స్థిరపరచుకోటం (ఇ) ఉన్ని అంగబలాన్ని, సాధనసంపత్తిని సాంఘికంగా ఉత్తమంగా వాంఛనీయమైన విధానానికనుగుణంగా వినియోగించుకోటం. (ఈ) అవసరమైతే ఉత్పత్తియొక్క ప్రత్యేక భాగాలను ఒకటేశేక ఇంకొక్కవ రంగాలకు పరిమితంచేస్తూ, ప్రతిరంగంయొక్క పరిమాణాన్ని, వ్యవస్థను, అభివృద్ధిని శెక్కలలో తీసుకోటం.

(4) ఈ విషయానికి సంబంధించిన ఇతర అంశాల పరిశీలన జరిపి, ప్రభుత్వానికి తగిన సిఫార్సులను సూచించటం.

పైనుదహరించిన విషయాలలో ప్రమేయమున్న వ్యక్తులు, సంస్థలు తమ అభిప్రాయాలను పాధ్యమైనంత త్వరలో 1952 డిసెంబరు 26 వ తేదీలోపలే కింది చిరునామాకు తెలుపవలయును.

కాటన్ టెక్స్‌టైల్ విచారణసంఘం, టెక్స్‌టైల్ కమిషనర్ ఆఫీసు, పాలిబాగ్ హౌస్, విక్టోరియా రోడ్డు, బల్లార్డ్ ఎస్టేటు, బొంబాయి.

మద్రాసు డ్రగ్ (కంట్రోల్) చట్టం

ఈ కింది మందులకు కూడ 1949 మద్రాసు డ్రగ్ కంట్రోల్ చట్టం వర్తిస్తుందని ప్రకటించింది

ఇసోనియాజిడ్ ఎసిడ్‌కు సంబంధించిన హైడ్రజన్ మందులు పెర్ మైసిన్ అంజనం 30 మిలి గ్రాములు. పర్ గ్రామ్ ½ ఔన్సు (14.2 గ్రై) ట్యూబ్. పెర్ మైసిన్ సేల్. రైల్యుయస్ర్ పి. పి. తో పెర్ మయిసిల్ సొల్యూబుల్ మాత్రలు 50 మి. గ్రా. పెర్ మయిసిన్ సొల్యూషన్ 35 మి. గ్రా పెర్ మైసిన్ మాత్రలు 24 మాత్రల ప్యాకెట్ పెర్ మైసిన్ పళ్లకేస్ 30 మి. గ్రా. పెర్ మైసిన్ ర్ గ్రాముల గ్రామ్‌జార్‌కు (మెర్క్స్ భాస్ ప్రైజర్ అండ్ కంపెనీ, ఇన్క్, న్యూయార్క్ కి)

తోటపంటలకు ఎరువు

1950 మద్రాసు మెన్యూర్స్ మిక్స్‌చర్స్ వాణ్యత ధర కంట్రోలు ఆర్డరు తోటపైర్ల మెన్యూర్ మిక్స్‌చర్లకు, ఎస్టేట్లనుంచి ఆర్డరు చేయబడిన వాటికి కూడా వర్తిస్తుంది.

ఆగ్నేయాసియా, పసిఫిక్ ప్రాంతంలో ఉచిత, నిర్బంధ విద్యాబోధ

సాంస్కృతిక సంఘ ప్రాంతీయ మహాసభ సిఫార్సులు

బొంబయి, డిసెంబరు 23 · ఆగ్నేయాసియా, పసిఫిక్ రాజ్యాలలో ఉచిత, నిర్బంధ విద్యాబోధ అమలుజరిపేందుకు స్వల్పకాల, దీర్ఘకాల, పథకాలు తయారుచేయాలని సమితి విద్యావిజ్ఞాన సాంస్కృతిక సంఘ ప్రాంతీయ మహాసభలో సిఫార్సు చేశారు

ఈ మహాసభ 11 రోజులుగా ఇక్కడ జరుగుతూ నేడు ముగిసింది. 15 దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

మహాసభ సిఫార్సులను సభ్యత్వం గల రాజ్యాలకూ, స్వపరిపాలన లేని ప్రాంతాల సందర్భంలో అక్కడ ఏలుబడి సాగిస్తున్న రాజ్యాలకూ అందచేశారు. వాటిని నేడు ఇక్కడ వెల్లడించారు.

దీర్ఘకాల పథకాల క్రింద, దేశంలో లభ్యమయే ఆర్థిక స్తోమతూ, అంతర్జాతీయ సంస్థల సహాయము సమీకరించబడుతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలూ, స్థానికాధికారసంస్థలూ భాగస్వామ్యం వహించడమనేది ఏర్పాటు జరుగుతుంది.

ఈ పథకాలు అమలు అయేలోగా, పాఠశాలలకు పిల్లలు విరివిగా రాగలరని అనిపించేటట్లు ఉచిత, నిర్బంధ విద్యాబోధ ప్రారంభించడం మంచిదనీ, ఏదో ఒక సమయంలో విద్యార్థులకు అవకాశం కలిగించడం కూడా మంచిదనీ మహాసభవారు అభిప్రాయపడ్డారు. చాలాదేశాలు ఈ విషయమై పథకాలు వేసేందుకు సంతృప్తి వెల్లడిస్తూ అట్లాంటివి చేయని దేశాలు వీలైనంత త్వరలో చేయాలని కోరారు

ఈ కార్యక్రమంఅంతా సంఘటితంగా జరిగేందుకు ఆయా దేశాల మంత్రులు, అధికారులు అప్పుడప్పుడు సమావేశమవుతూండడమే, విద్యాశాఖల ప్రతినిధులతో కూడిన కమిటీలు ఏర్పాటు చేయడము అవసరమని సూచించారు. పిల్లలు ఏ ప్రాయంలో పాఠశాలలకు పోవాలనేది నిర్ణయించేందుకు వలసిన స్థానిక వివరాలు సేకరించేందుకు పిల్లలను పాఠశాలల పంపేటట్లు పెద్దలను ప్రోత్సహించేందుకూ సుశిక్షితులైన ఉపాధ్యాయులను నియమించాలి, భోజనం, వాచకపుస్తకాలు ఉచితంగా సరఫరాచేసి, పిల్లలు విడువకుండా ఉత్సాహంతో పాఠశాలలకు వచ్చేటట్లు ఆకర్షించాలి. నిర్బంధ విద్యాబోధ కాలపరిమితి కనీసపక్షాన 7 ఏండ్లకు తక్కువై వుండరాదు. ముందు ముందు ఆ కాలమును, విస్తరించేందుకు అవకాశం వుండాలి పథ్యత్వంగల దేశాలే తమతమ ఆయవ్యయాల అంచనాలలో ప్రథమస్థానం నిర్బంధవిద్యకే ఇవ్వాలి. ఇందుకు సంబంధించిన శాసనాలు చేసేటప్పుడు, ఆ నిబంధనలనుంచి తప్పుకొనే అవకాశం బహు తక్కువ వుండేటట్లు జాగ్రత్త వహించాలి ఈ కార్యక్రమం అమలు జరప తలిచిన ప్రతిదేశము ఉపాధ్యాయులకు శిక్షణఇచ్చే ఏర్పాట్లుకూడా చేయాలి. ప్రాథమిక ఉపాధ్యాయుల శిక్షణ పొందేందుకు స్త్రీలను ప్రోత్సహించాలి స్త్రీ, పురుష ఉపాధ్యాయులకు తీసికి భిన్నాలు పరిస్థితానుగుణంగా వుండాలి పాఠ్యక్రమం నిర్ణయించడంలో పిల్లవాడు సమాజంలో ప్రయోజకుడైన వ్యక్తికావాలనే విషయం మనస్సులో వుంచుకోవాలి విషయాసంబద్ధతకు తగినట్లు వుండి, విద్యార్థి కుతూహలాన్ని జాగరూకతనూ హెచ్చించే అవకాశం వుండాలి. ఆరోగ్యవిద్య సహకార, వినోదాత్మక కార్యకలాపాలయెడల ప్రత్యేకశ్రద్ధ చూపాలి ప్రాథమిక పాఠశాలలో బోధ మాతృభాషలోనే జరిగితీరాలి. విద్యార్థిలో వివిధ మతాలపట్ల సహనభావం కలిగించాలి. పాఠ్యక్రమాన్ని చక్కని బాటలలో తీర్చి దిద్దేందుకు పరిశోధన సంస్థల ఏర్పాటును ప్రోత్సహించాలి. పాఠశాలలో చదివేకాలంలో తానుపొందిన అభివృద్ధి ఏమాత్రమో విద్యార్థి తెలుసుకొనే అవకాశం ఎక్కువ కలిగించి, బయట పరీక్షల ప్రభావం తగ్గించాలి బయట పరీక్షలను రద్దుచేయడం, లేదా కావాలని కోరేవారికి పరిమితం చేయడం మంచిది ప్రతిపాఠశాల స్థానికావసరాలకు అనుగుణమైన విద్యబోధించే పీలు కలిగించాలి. అందుకు వలసిన స్వేచ్ఛ వాటికివ్వాలి. ఈకార్యక్రమం లో పథ్యత్వంగల దేశాలకు వలసిన సర్వసహాయం చేయవలసిందిగా సమితి. సాంఘసంఘాన్ని మహాసభవారు కోరారు.

భారతీయ సంస్కృతీ సంప్రదాయాల రక్షణ

మహిళల కర్తవ్యం: రాధాకృష్ణన్ ఉద్బోధ

మదరాసు, డిశంబరు 24. భారత ఉపాధ్యక్షుడు డా॥ యస్. రాధాకృష్ణన్‌గారు తిరువల్లిక్కేణి జాతీయ బాలికోపాధ్యాయుల బాలికల సమ్మేళనంలో మాట్లాడుతూ భారతస్త్రీల పారంపర్య సాంప్రదాయాలకు అనుగుణ్యమైన విధమున సంసారం చేసేందుకు వారి విద్య వారిని అవస్థులుగా చేయకుండా మాత్రం ఉండాలనియే తమ ఆశయని చెప్పారు

డా॥ రాధాకృష్ణన్‌గారు విన్నపాయాంత్రం తిరువల్లిక్కేణి జాతీయ బాలికోన్నత పాఠశాల సందర్శింపవచ్చినపుడు గరల్ గైడ్సు వారికి జోహారు అర్పించారు,

శ్రీ యస్ కే తిరుమలాచారిగారు డా॥ రాధాకృష్ణన్ గారికి స్వాగతి మొనరుచూ పాఠశాల చరిత్రలో యీ సంవత్సరం దివ్యమైన సంవత్సరమని, భారతిప్రధాని నెహ్రూ మదరాసు గవర్నరు శ్రీ శ్రీప్రకాశా, భారతి సర్వసేవావి శ్రీ కే. యం. కరియప్ప, యూనియన్ రక్షణశాఖా మంత్రి శ్రీ పి. డి. దేశముఖ్ మొదలగు మహాపురుషులు తమ పాఠశాలకు విచ్చేసినారని అన్నారు.

డా॥ రాధాకృష్ణన్‌గారు మాతృసంవత్సరం అందరికీ సిద్ధింగా నుండుగాతి యని కోరుతూ యిల్లా చెప్పారు ఆడపిల్లలైన మీరు యీ సంస్థలో పాగిస్తున్న చదువు మిమ్మల్ని సంసార జీవనానికి అవస్థులుగా నొనరించకుండా నుండునని ఆశిస్తున్నాను భారతదేశంలో స్త్రీలకు పురుషునితో పాటు సమాన హక్కులు కావేవభిలలోనూ ఉద్యోగాలలోను ఉంటున్నది ఆ విషయాలేమైనప్పటికీ సంసార జీవనానికిని ముఖ్యంగా ఉద్దేశింపబడియున్న స్త్రీలు అట్టిపనికి నిరుపయోగులు కాకూడదు. పురుషులకంటే స్త్రీలే దేశంలో మన సంస్కృతిని ఆచార సంప్రదాయాలను నిలబెట్టియున్నారు. దేశచరిత్రలో వెలసిన సాధ్వీమణుల ఆదర్శ లక్ష్యాలనుసరించి నడుమటకు ఆడపిల్లలు ప్రయత్నించాలని డా॥ రాధాకృష్ణగారు హితవొసగారు.

క్షామనివారణకు హైద్రాబాద్ ప్రభుత్వ కృషి

కరువు కమిషనర్ నాగేంద్ర బహదూర్ ఉద్ఘాటన

హైదరాబాదు, డిసెం 23 కరువు కాటకాలతోనూ, వరదలతోనూ దెబ్బతిన్న ప్రాంతాల్లో కాటకనివారణకున్ను, తక్కావి అప్పులివ్వడానికిన్ను హైద్రాబాదు ప్రభుత్వంవారు ఇంతవరకూ 10½ లక్షల రూపాయల దాకా మంజూరుచేసినట్లు కరువు కాటకాల కమిషనర్ నాగేంద్రబహదూరుగారు నేడు పి టి ఐ విలేఖరితో చెప్పారు.

ఇదికాక ప్రభుత్వంవారు ఈ జిల్లాలలో ఈసాలకు భూమిశిస్తు మాఫీలైతే నేమి, తగ్గింపులైతే నేమి సుమారు 15 లక్షల రూపాయల దాకా చేసినట్లు కూడ ఆయన అన్నారు.

పంచవర్షప్రణాళికను ఫలావాప్తి సందించడానికి జరగవలసినకృషి

ప్రజలనుంచి నిర్బంధంగా పనిపుచ్చుకోర

GOVERNMENT OF MADRAS
మద్రాసు ప్రభుత్వము
సత్యమేవ జయతే

అడమిట్
ద్రవము-కాప్సూల్స్
కేంద్రీకృతే ఎటమిట్ టైలము

అదికారోగ్యమునకు
పెరుగుదలకు

గవర్నమెంటు ఆయిల్ ఫ్యాక్టరీ, కోయంబత్తూరు.
డిపార్టుమెంట్ ఆఫ్ ఇండస్ట్రీస్ & కామర్సు
మద్రాసు, వారి ఒక దివిజను.

Sistas GO-17

కావలెను

నెలకు రు. 150/-జీతమునకు మరియు అంపెన్సుల మీద మూడు కొత్త మాడల్ హెంబెన్ కలములకు ఇండియా అంతటా గల ప్రతిపట్టణం, నగరంలో ఏజెంట్లుకావలెను. కాంపిల్సుకు, ఉచితంగా ఏకేప్సు చదువులకు వ్రాయండి. కాబట్టి యింగ్లీషులోనే వ్రాయండి.

BRITISH PEN STORES (INDIA)
27, Queen's Road, DELHI-6.

పెండరు నోటీసు

1953-54 సంవత్సరమునకు 10,0000 పౌనుల బరికడ్డి సప్లయి చేయుటకు సీలు చేసిన టెండర్లు 30—12—1952 తేదీ సాయంత్రము 4 గంటలవరకు తీసుకొనబడును. ఇతర వివరములు ఆఫీసు పని చేయు కాలములో యీ దిగువ వారిదగ్గర నుండి తెలుసుకొనవచ్చును

(సం) జె. మోహనరావు,
మునిసిపల్ కమీషనర్.

15-12-52. పాలకొల్లు.

దక్షిణ రైల్వే.

కాళీ పార్శిలు-జేబిల్లుపోయినది.

పెదపడ్లపూడికి లోకల్ బుకింగుకు, ఇతర రైల్వేలకు త్రూ బుకింగుకు ఉపయోగపడునట్లు ఫస్టయి కొబడిన నెం. 280600-99 పెయిడ్ పార్శిలు-కే-బిల్లు బుక్కులో నెం. 280609 పోలియో తాలూకు మూడు ఫాయిల్సున్నూ తగులబడకుండా పోయినట్లు రిపోర్టు రాబడినది. కాబట్టి నెం 280609 గల పార్శిలు రసీదు ఈమ పేర వచ్చిన అంగీకరింపబడ్డని హెచ్చరించడమైనది. చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు.
16 12-1952.

నోటీసు

దక్షిణ రైల్వే

స్పెషల్ కండిషన్ - 'S/29'

ఇప్పటి వరకు ఒకపంచదార వాగను బరువుల విషయమునకే అనువర్తింపజేయుచుండు "S/29" స్పెషల్ కండిషన్ 1953 జనవరి 1-వ తేదీనుండి దక్షిణరైల్వేలో లోకల్ మరియు త్రూ బుకింగ్సు ద్వారా వాగను బరువులలో పంపు నూనె విత్తులు (Oil Seeds) N. O. C. లకు కూడా వర్తింపజేయబడును.

"S/29" వివరణ:

"వాగను బరువులలో పంపు కన్సైన్‌మెంట్లను, ఎదను కన్సైన్‌మెంట్లా పంపువారు, వాగను యొక్క రెండు తలుపులవద్ద కన్సైన్‌మెంటు తనకుకుండు పాధవములు వాడి, తిగిన బందోబస్తు చేయవలెను. తడువకుండు పాధవములకు గాను వాగను యొక్క రెండు తలుపులవద్ద మూరు అను అంగుళముల దూరమున, మూడేసి బస్తాలు పెట్టవలెను. ఈ బస్తాలను పీను బోగ్గు బూడిద, బరిపాట్టు, ఎండుగడ్డి, లేక ఎండుమన్నుతో నింపి ఒక ప్రక్కకు మూడు బస్తాల మంతున వాగను యొక్క రెండు తలుపులవద్ద పేయబడెను. ఈ బస్తాలు ఉచితముగా లోపలనున్న కన్సైన్‌మెంటు చేరవలసిన స్టేషన్ వరకు రైల్వేవారుతీసికొనిపోగలరు. కన్సైన్‌మెంటు పంపువారు ఫార్వార్డింగు నోటులో, పైవిధముగా బస్తాలు పేయబడినట్లు కురాస్తూ రైల్వేవారికి తయారుచేయునపుడు ఈ విషయం అందు పైకూడా వివరించవలెను."

ఈ స్పెషల్ కండిషన్ "S/29" విధిగా అనుసరింపవలెను. అట్లు అనుసరింపనంతటి, నూనెవిత్తులు N O C. వాగను బరువులలో బుక్కు చేయుటకు అంగీకరింపబడవు.

ఎస్ అర్. కిళ్యోణరామన్,
చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు.
18-12-52. మద్రాసు.

ఘనసారచందిని

ఎదుపు తిదుపు, ఎసిటు, దుడుకుగల తీ. పురుగుల వ్యాధులను అణించును. సీసా రు 2/4. అనుపానమునకు చందిని అరదు సీసా రు 1/- పోస్టేజి 12 అణాలు. ఏ అండ్ కంపెనీ, ఆయుర్వేద సమాజము, పెరిదేవి. (నెల్లూరు జిల్లా)

పద్యంపై రాగంస్వారీ చేస్తేనాజూకేపోతుంది

సాహిత్యగోష్ఠిలో శ్రీ పాద గోపాలకృష్ణమూర్తిగారి అభిభాషణ

మద్రాసు, డిసెంబరు 22. "కవిత్వం అచమాయకత. కవిత్వానికి సంగీతపు బానిసత్వం అవసరంలేదు. కనుక పద్యానికి సంగీతం చేర్చడం దయ్యాన్ని పట్టించడం వంటిది రాగం పద్యంమీద అధిష్ఠిస్తే పద్యం నాజూకు కోలుతుంది. సంగీతం లేకపోతే పద్యం నిసర్గ సౌందర్యంతో కనబడుతుంది" అని డా॥ శ్రీపాద గోపాలకృష్ణమూర్తిగారు (ప్రెసిడెన్సీకాలేజ ఫిజిక్స్ ప్రొఫెసర్) నిన్న సాయంకాలం భాషా సేవకసమితి యాజమాన్యాన జరిగిన సాహిత్యగోష్ఠిలో ప్రసంగించిన సందర్భంలో అన్నారు.

గోష్ఠి ప్రారంభానికి ముందు ఆంధ్రరాష్ట్ర సంపాదనకోసం అనువు లొడ్డిన శ్రీ పాటి శ్రీరాములు గారికి. "మూడొద్దీ తెల్ల దొరతనము" అనే పాటతో బ్రిటిషు ప్రభుత్వాన్ని గడగడలాడించిన శ్రీ గరిమెళ్ళ సత్యనారాయణగారి నిర్యాణానికి సామూహికంగా సంతాపం తెలుపుతూ రెండునిమిషాల పాటు ప్రార్థన జరుపబడింది. తిరిగి ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి భారతీ ప్రధాని పండిట్ నెహ్రూచేసిన ప్రకటనపట్ల సంతోషం ప్రకటించబడింది.

పిదప శ్రీ గోపాలకృష్ణ మూర్తిగారు ప్రసంగిస్తూ, పద్యాలుకాడడం బహు ఆచారంగా వచ్చిందని, భారతదేశమంతటా అదొక్కటే పద్యాలుపాడే ఆచారం వున్నదని, ఈ పాడడంలో రాగనియమ మేమీ లేదని, ఈ ఆచారం నియమబద్ధ ప్రపంచంలోనిది కాదని, కృత్రిమైన దన్నారు. కాశంగా పద్యాలు పాడే ఆచారం వైశాలిపలదన్నారు.

"వాల్మీకి రామాయణాన్ని కుశలవులతో పాడించినట్టు రామాయణంలో మూడుచోట్ల వుంది. ఈ పాడడం త్రిలయ సమన్వితంగా పాడిందేకాని రాగాన్ని మాత్రమే చేర్చి పెట్టి పద్యగాయకు లలరాగ లాగేయలేదు. ఏ పాఠ్యయంలో పన్నా పాట ముంది. వాల్మీకి తినకు ముందు పన్న ఆచారం ప్రకారం పాడించాడు. వాక్య మధురమయిన తన కావ్యాన్ని "గేయమధురం" చేశాడు.

కవులు తమపద్యాలు చెబుతున్నారుగాని, రాగాలలో ఇవ్వడం లేదని, అయితే పద్యాలను పాడడం ఆనందకోసమనీ, ఇంపుగా వుండడంకోసమే అయితే ఆ ఆనందం సంగీతంతోకాని, రాగం విడికాదని. కవిత్వం అసహాయకత కనుక దానికి సంగీతపు బానిసత్వం అవసరం లేదంటూ ఇలా వివరించారు:

"సంగీతం పాహిత్యానికి విజాతీయం. సంగీతానికి వాదం చిహ్నం. కవిత్వానికి మూలచిహ్నం. పద్యమూ రాగమూ వేర్వేరుకళలు. పద్యానికి సంగీతం చేర్చడం దయ్యాన్ని పట్టించడం వంటిది. పద్యానికి మనకు బోధపడే అర్థంవున్నది వాదానికి మనకు బోధపడే అర్థంలేదు. తాళం కావ్యభాగం, వాదభాగం కాదు. పద్యానికి విరుపులు, ఉదాత్తాను దాత్తాలు కావాలి. పద్యం అడుగులు పెడుతూ పడుతుంది. అంటే, గతిప్రధానం రాగం తిరిగితింగా ప్రవహిస్తుంది. గమకాలు, సంచార వైలక్షణ్యాలున్నాయి. రాగం పద్యంమీద అధిష్ఠిస్తే పద్యం నాజూకు చెడుతుంది. సంగీతం లేకపోతే పద్యం నిసర్గ సౌందర్యంతో కనబడుతుంది.

"పద్యానికి అర్థమూ, వ్యంజకశక్తి, పోషణంపు సొగసు వ్యక్తమయ్యేటట్టు పఠనంజరిగితే అందం. రాగానికి స్వరాలు స్ఫుటత్వం గమక సంపద, ఆకర్షణ దాపరోపాలాల వక్రవేగ సౌందర్యం కాగుంటే అందం. రాగం పద్యంమీద అధిష్ఠిస్తే పద్యపు అందం చెక్కుచెదరిపోతుంది" అని ఆయన ప్రసంగం ముగించారు.

గోష్ఠి సమాప్తిలో శ్రీ తిమ్మారెడ్డుల కోదండ రామయ్యగారు వందనాలు సమర్పిస్తూ శ్రీ భోయి భీమన్నగారి మధుబాలను కృతిగొన్న మంత్రి శ్రీ డి. పంజీవయ్యగారు భాషాసేవక సమితికి అర్థ నూటపదార్లు విరాళమిచ్చారని ప్రకటించగానే సభ్యులు కరతాళధ్వనులు చేశారు.

మధ్యభారత్ గ్రామాల్లో ఆహారస్థితి

ఇందూరు, డిసెంబరు 24. మధ్యభారత్‌లోని మూర్, ధార్, ఝాబువా, రత్లాం జిల్లాలలో 2500 గ్రామాల్లో ఆహారస్థితి కటకటగావున్నట్లు ఆ రాష్ట్ర ఆహార మంత్రి నేడు వ్యక్తంచేశారు ఆయన నేడే యీ జిల్లాలలో 600 పైన్కు పర్యటించివచ్చారు.

వర్షాలు బరిగ్గా లేకపోవడంవల్ల కరీఫ్ పంట వర్మదాలోయ ఆంతటిలోను దెబ్బతిన్నదని ఇంకనుల్ల దాదాపు 10 లక్షలమంది ప్రజకు తీవ్రబాధ ప్రాప్తించే టట్లు కన్పిస్తున్నదని ఆయన అన్నారు.

ఈ 2500 గ్రామాల్లోను కొన్ని గ్రామాలు రెండు మూడుసంవత్సరాలు గా కటకటపడుతున్నాయి.

రక్షణశాఖ డిప్యూటిమంత్రి రాక

మదరాసు, డిసెంబరు 28: రక్షణశాఖ డిప్యూటిమంత్రి శ్రీ సురజిత్ సింగ్ సుజితయా గారు యీ వారం మధ్యాహ్నం తిరువనంతపురానికి వస్తారు రక్షణశాఖ డిప్యూటిమంత్రి భారత రక్షణమంత్రి శ్రీ యస్. గోపాలస్వామి అయ్యంగారిని సంప్రదించి మాట్లాడతారు.

లారిపోర్టులను తగ్గించివేయాలి

డా॥ అంబేద్కర్ సూచన

పూనా, డిసెంబరు 23 సంచిక వెంబడి సంచికగా ఆలిండియా లారిపోర్టర్‌లో ప్రకటించబడుతున్న లారిపోర్టులను చూస్తే హడలెత్తుతున్నదని మాజీ న్యాయమంత్రి డా॥ అంబేద్కర్ నేడిక్కడ విమర్శించారు

"యేప్పుడో వెనకటి రిపోర్టులలో కుప్రలయార్లను తెచ్చిగొట్టక, వాటన్నిటినీ పరిష్కరించి, కొత్తపాయింట్లను ఎత్తి చూపేవాటిని మాత్రమే ఉంచాలి" అని ఆయన సూచించారు.

ది॥ ఆసియాలో ఉచిత నిర్బంధ విద్యావ్యాప్తి

బొంబాయిసభ సలహాలు

బొంబాయి, డిసెంబరు 22: దు. ఆసియా, పెసిఫిక్ ప్రాంతంలో ఉచిత నిర్బంధవిద్య శీఘ్రవ్యాప్తికి గాను విశేషంగా ద్రవ్యం చేకూర్చే అవకాశాలను సమితి విద్యావిజ్ఞానసంస్థ పరిశీలించాలని ఇక్కడ జరుగుతున్న దు॥ ఆసియా, పెసిఫిక్ ప్రాంతి విద్యాసుఖ సభ తీర్మానించింది. ఈ సమస్య జరూరైనది. ఆర్థికాభివృద్ధి పథకాలన్నిటికి ఉచిత నిర్బంధ విద్యావ్యాప్తి అత్యవసరము కనుక దీనికి ఉచితమైన ప్రాధాన్యం యివ్వాలి. యీ ప్రాంత ఆర్థిక సంపత్తి వృద్ధితోనే సమస్య అనివార్యతలను విస్తరించే సమస్య అనివార్యతకు సంబంధం కలిగివున్నది' అని ఆ అభిప్రాయాన్ని సభవారు వెలిబుచ్చారు

హైద్రాబాద్ కాంగ్రెస్ నాయకులతో నెహ్రూ చర్చలు

సికిందరాబాదు, డిశంబర్ 23: ప్రధాని పండిత నెహ్రూ నేడు విమానంలో కొంచికి వెడుతూ మధ్యాహ్నం 12½ గంటలకు దీగం పేట విమానాశ్రయంలో దిగారు. బీహార్ యువరాజా, ముఖ్యమంత్రి రామకృష్ణరావు, పలువురు వెల్లోడీగార్లు ప్రాగతమిచ్చారు.

ప్రధాని దీగం పేటలో ఫలహారం చేసి వెంటనే మళ్లీ బయలుదేరారు.

పండిత నెహ్రూ వెంటరవణామంత్రి లాల్ బహదూర్ శాస్త్రి, డిప్యూటిమంత్రి అలగేశన్, కుమారి ఇందిరా గాంధి, ఆమె కొడుకు రాజీవ్ ఉన్నారు.

హైదరాబాదు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షు ఎన్నికకు ఇద్దరు పోటీదారులు కావలసి కనుక ఏకగ్రీవ ఎన్నికను కోరుతున్నారా అని విలేఖరులడిగగా, ఏకగ్రీవంగా జరిగితే స్నేహపూర్వకమయిన పోటీ జరగవచ్చునేమో అన్నారు.

ఈ పదవికి స్వామి రామానందతీర్థ, మాజీ కార్యదర్శి జనార్దనరావ్ దేశాయ్ పోటీ చేస్తున్నారు. పోలీసు చర్యకు తరవాతి ఈ విషయమై పోటీజరగటం ఇదే మొదటిసారి.

11 మంది కెన్యా జాతీయులకు మరణశిక్ష

నైరోబీ, డిశంబరు 22: ఎరిక్ కౌచర్ అనే ఆయన్ను హత్య చేసినట్లు ఒక 12 మందిని ముద్దాయిలుగా తేల్చి, అందులో 11 మంది కైపుయాజాతి నీగ్రోలకు కెన్యా సుప్రీంకోర్టు మరణశిక్ష విధించారు.

కెన్యా అధికారులు క్రిస్మస్ పండుగలు వచ్చాయిగనుక, ఇప్పుడు మాన్ మాన్ దర్యాప్తు ఎక్కువ కావచ్చునే ఉద్దేశ్యంతో సైన్యాలను వాటివాటి స్థానాలలో అప్రమత్తంగా వుండవలసిందిగా ఉత్తర్వులు జారీచేశారు ప్రభుత్వం ఉత్తర్వులను ఖచ్చితంగా అమలు జరపడానికి గవర్నరు ఉద్యోగి బృందంమీద ఒక ఉన్నతాధికారిని కూడా కెన్యాప్రభుత్వం నియమించింది. అంతేకాక ఈ అవసరపరిస్థితిని ఎదుర్కొనడానికి అవుతున్న ఖర్చు అకుగాను కైకు యువజాతి వారి మీద పాలకు ఒక పౌనుచొప్పున ఒక కొత్త పన్నునుగూడా వేస్తున్నది. అయితే, ప్రభుత్వంతో సహకరించే నీగ్రోల మీదమాత్రం ఈ పన్ను వేయరు. పోతే ఇక కైకుయువజాతి వారు వున్నాయి. అటే మ్యూళ్ళను స్వరాజ్యంగా పిలు స్థాపించుకోవడానికి వీలులేదనిగూడా ప్రభుత్వం ఆదేశిస్తున్నది.

తమ అనుపానులనుగూర్చి ప్రభుత్వం వారికి అచూకీఇచ్చిన వల్లురు నీగ్రోలను మాన్ మాన్ వారు నేడు చంపివేశారు. ఈ సంఘటన నైరోబీలోనే జరిగింది ఇక్కడ్లలో ఇంకోవ్యక్తిని గూడా వీరు చంపారు.

భూసమస్యల సేకరణ

రాజమండ్రి, డిసెంబరు 22 పాట్నా విశ్వవిద్యాలయ భూగర్భశాస్త్ర అధ్యాపకులు డా॥ యస్. యన్ పభాలూ గారి నాయకత్వాన ఆ విశ్వవిద్యాలయానికి చెందిన 10 మంది యమ్. ఎస్. సి. విద్యార్థులు యీప్రాంతంలో భూసమాచార సేకరణకు గాను యీ రోజు ఉదయము ఇక్కడకు వచ్చారు. పోలవరం, భద్రాచలం ప్రాంతాలను కూడ చూస్తామని ఆంధ్రపత్రిక విలేఖరితో మాట్లాడుతూ చెప్పారు. స్వ. వి.

తాడేపల్లిగూడెం కాల్పులను గురించి విచారణ జరపాలి

పశ్చిమగోదావరి జిల్లా రైతు సంఘం కార్యవర్గ తీర్మానం

తాడేపల్లిగూడెం, డిసెంబరు 21: పశ్చిమగోదావరిజిల్లా రైతు సంఘ కార్యవర్గ సమావేశం 18 వ తేదీన శ్రీ భూపతిరాజు వెంకటలక్ష్మీనరసింహరాజు (యమ్. యల్. ఏ.) గారి అధ్యక్షతన ఇక్కడ జరిగింది.

సమావేశానికి కార్యవర్గసభ్యులు 7 గురు హాజరయినారు. ఈ క్రింది తీర్మానాలు చేశారు: ఈ జిల్లాలో 10 యకరములు పైచేయున్నవారిమీదనే తెలిపద్దతిని ధాన్యం వసూలుచేయాలనీ, 40 యకరములు పైబడినవారిమీద పూర్తిగా వసూలుచేయాలనీ, జిల్లా అవసరములకు సరిపడు ధాన్యం నిలువచేసి, మిగతాదానికిమాత్రమే యోగ్యమతికి ప్రభుత్వం అనుమతియివ్వాలనీ, తిరిగి చౌకడిపోలు యేర్పాటుచేయాలనీ, తెలిపద్దతిధాన్యం వసూలు చేయు సందర్భంలో, గ్రామాలలో ప్రజాసంఘాల సలహాలనుతీసుకోవాలనీ ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ ఒక తీర్మానంచేశారు. కవులదార్లచట్టం రాష్ట్రమంతటా వర్తింపచేయాలనీ, దానికి ప్రతిగ్రామంనుంచి సహజర్లు, తీర్మానాలద్వారా ఆందోళన చేయాలనీ, ప్రజాపీవసలను కోరుతూ మరొక తీర్మానంచేశారు ఈ నెల 22 వ తేదీనజరుగు జిల్లా యిరిగేషన్ సమావేశానికి "దాళ్వా" యేయే భూములకు న్యాయంగా యివ్వాలని పూర్తి సమాచారములతో విశదీకరణకు తీసుకురావాలని తీర్మానంచేశారు. ఆంధ్రరాష్ట్రసిద్ధికై, ప్రాణత్యాగము చేసిన శ్రీ పాటి శ్రీరాములుగారి మరణముపట్ల సామధ్యాతి తెల్పుతూ ఒక తీర్మానం చేశారు.

నిర్వేదాద ప్రాంతాలతో ఆంధ్రరాష్ట్రమును జనవరి 26 వ తేదీనాటికి యేర్పాటుచేయాలని కేంద్రప్రభుత్వమును హెచ్చరిస్తూ, దానికి ప్రజాసామ్యాన్ని తీవ్ర ఆంక్షకు చేయాలనీ, కేంద్రప్రభుత్వనిర్ణయం ఆచరణలోకి రాకపోతే సత్యాగ్రహ కృషిచేయాలనీ జాయకులు నుమోదిస్తూ ఒక తీర్మానంచేశారు.

తాడేపల్లిగూడెంలో జరిగిన పోలీసు కాల్పులను నిరసిస్తూ, విచారణ జరిపించవలసిందనీ, ఈ సందర్భంలో అరెస్టు చేసినవారిని విడుదలచేయాలనీ, కాల్పులకు గురిఅయినవారికి నష్టపరిహారం యివ్వవలెననీ, ఆంధ్రరాష్ట్ర సమస్య తీర్మతిరం అవడంలో శ్రీ పాటి శ్రీరాములుగారి ప్రాణమునకు హాని వంధి విస్తుందన్న ఆవేశంతో ప్రజలు ఆ ఉద్యమం ప్రారంభించడం జరిగిందని ప్రభుత్వానికి తెలియచేస్తూ మరొక తీర్మానం చేశారు.

నర్సాపురం తాలూకాలో ప్రశాంతత

నర్సాపురం, డిసెంబరు 21: నర్సాపురం డివిజనులో యిప్పుడు పరిస్థితులు అదుపులోకి వచ్చినట్లు ఇక్కడికి వచ్చిన వార్తలనుబట్టి తెలుస్తున్నది. రైళ్ళు రాకపోకలు ఇంకా బాగా జరగడంలేదు. 16 వ తేదీనతప్ప మళ్ళీ దొంగతనంతో సంఘటనలు జరగలేదు. నెప్పుతోతగ్గడికాగా ఎవరి ఆస్తులకు నష్టం కలుగలేదు.

శ్రీరాములుగారి అకయాలు ఇంకా సారేవేరలేదని ప్రజలు అనుకొంటున్నారు. ఆంధ్రరాష్ట్రనిర్మాణం విషయంలో పండిత నెహ్రూ ప్రకటన ఇక్కడిప్రజలను అంతగా సంతృప్తి పరచలేదు. (స్వ. వి.)

రాజమండ్రిలో ఇంకా 144 వ సెక్షన్

రాజమండ్రి, డిసెంబరు 21. మొన్న 18 తే అమలు జరుపబడిన 144 సెక్షన్ యిక్కడ ఇంకా అమలులో వున్నది. గోదావరి రైల్వే స్టేషనుకుపోయేరోడ్డు మొగలో నే పాయింటు పోలీసు కాపలాయుండి మామూలు రహదారి లేకుండా మూసివున్నారు పాసింజరు బండి స్టేషనులో ఆగినప్పుడే గాని మరొక ప్రదేశం ఎవరినీ స్టేషనులోనికి వెళ్ళనివ్వడం లేదు. విన్నకమ్యూనిస్టు పార్టీ వారు పాల్ చౌకులలో ఏర్పాటు చేసిన బహిరంగసభ జరుగలేదు. జాయింటు మేజస్ట్రేటు అనుమతివివ్వ నిరాకరించారని చెప్పుకుంటున్నారు.

పాయింటు పోలీసులు కాకినాడ లో పట్టణమంతా తిరుగుతున్నారు. రోజు ఒకటి మదరాసువైపు మరొకటి రాజమండ్రి వైపు పాసింజర్లు వస్తున్నాయి. ఈరోజు ఉదయము మదరాసు మెయిలు గంట ఆలస్యంగా వచ్చింది. రోజులకు యిదే మెయిలు వచ్చుట!

రాష్ట్ర విభజన నిర్ణయము మీద మదరాసు పట్టణం పరిసర ప్రాంతాలు ప్రత్యేక 'సి' రాష్ట్రముగా చేస్తామని యుంటే తగాదాలన్నీ ఇప్పుడే సమసిపోయుండేవని ఇక్కడి చాలమంది రాజకీయ విషయజ్ఞులంటున్నారు. స్వ. వి.

కాకినాడలో బాష్ప వాయువు ప్రయోగం

అధికారుల వివరణ

కాకినాడ, డిసెంబరు 23: ఈ నెల 19 వ తేదీన 144 వ సెక్షనును ఉల్లంఘిస్తూ బొనాపాలు అవధిలో పరూ వేశమయిన ప్రజలను చెదరగొట్టడానికి హెచ్చరికగా తుపాకులు కాల్చబడలేదనీ, బాష్పవాయువును మాత్రమే ప్రయోగించడం జరిగిందనీ, బహుశా దానివే ప్రజలు తుపాకులు కాల్చబడినట్లు పొరబడి వుండవచ్చునని స్థానికాధికారులు చెప్పారు. లూటీచార్జి జరిగిన మాటకూడా నిజంకాదని వారన్నారు.

బాపట్ల పురపాలక సమావేశం

46500 రూ॥ల అప్పుకై ప్రభుత్వానికి అభ్యర్థన

బాపట్ల, డిసెంబరు 22. బాపట్ల పురపాలక సంఘం సాధారణ సమావేశం ఈనాడు చైర్మన్ శ్రీ పిలకలూడి సుబ్బారావు గారి అధ్యక్షతన జరిగింది శ్రీ మూడవ పెద్ది కాళిదాసుగారి ప్రతిపాదనమనుసరించి శ్రీ పాటి శ్రీరాములు గారి నిర్యాణానికి సంతాపం తెలుపుతూ తీర్మానించారు. పురపాలక సంఘం అధ్యక్షత్వంలో పనిచేసే ఉద్యోగులందరికి 1500 రూపాయలకు మించకుండా వేతన వర్తింపివ్వాలని ఒక తీర్మానం చేశారు. కంట్రాక్టులిచ్చే సంఘానికి శ్రీ కె. ఎస్. ఆర్. అంజనేయులుగారిని, ఉద్యోగ నియామక సంఘానికి శ్రీ బోగిరెడ్డి వీరారెడ్డిగారిని పన్నులకు సంబంధించిన అప్పీళ్లను విచారించే సంఘానికి శ్రీయుతులు కారుమూరి నాగేశ్వరరావు, కె. ఎస్ ఆర్. అంజనేయుల తీరం రాధాకృష్ణమూర్తి, అన్నం వెంకటనారాయణ, కొమ్మూరి, బోగిరెడ్డి వీరారెడ్డిగారిలను ఎన్నుకున్నారు. గోవధ నిషేధం చాలని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ ఒక తీర్మానం చేశారు. బడ్జెట్ విషయంలో సలహాలిచ్చే సంఘానికి శ్రీయుతులు మూడవ పెద్ది కాళిదాసు, హనీఫ్ కె. ఎస్. ఆర్. అంజనేయులు గోపాలం శ్రీరాములు, కాకుమాను రామప్పయ్యగారలను, ఆక్రమణ అనిచ్చ మెంబర్లకు సంబంధించిన విషయాలలో సలహాలిచ్చే సంఘానికి శ్రీయుతులు గోపాలం ప్రభృతులను, ప్రాథమిక సెకండరీ విద్యావిభాగాల సలహా సంఘానికి శ్రీ అన్నం వెంకటనారాయణ ప్రభృతులను, ఎన్నుకున్నారు. బాపట్ల మునిసిపాలిటీ అభివృద్ధికి గాను పంచవర్ష ప్రణాళికను అమలో జరపడానికి యీ సంవత్సరానికి గాను 46,500 రూపాయలు ప్రభుత్వాన్ని అప్పుగా కోరడానికి తీర్మానించారు. ప్రస్తుతం ఇక్కడ కమిషనరుగా పనిచేస్తున్న శ్రీ వి. సుబ్బరాజుగారు వర్షనీయకాల్లోని ప్రతివిషయం గురించి కొన్ని లర్లకు చక్కగా చెప్పి సభ జయప్రదంగా జరగడానికి తోడ్పడ్డారు. స్వ. వి.

కొండవీటి కవిగారికి సమ్మానం

పెదపూరపాడు, డిసెంబరు 22 పాన్నూరు సంస్కృత కళాశాలలో ఆంధ్రోపన్యాసకులుగా పనిచేస్తున్న శ్రీ కొండవీటి వేంకటకవిగారికి వచ్చే నెల 14 వ తేదీన సమ్మానం జరపడానికి ఈ నెల 20 వ తేదీన కవిబ్రహ్మ సాహిత్యమండలి వారు తీర్మానించారనీ, శ్రీ కొమ్మనేని ప్రసాదరావు గారు అధ్యక్షులుగా తొమ్మిదిమంది సభ్యులతో ఈ సందర్భంలో ఒక అభ్యర్థనసంఘం ఏర్పాటు చేయబడిందనీ శ్రీ కె. వి. రాఘవరావు గారొక ప్రకటన చేస్తున్నారు. తుమోసభాధ్యక్షులుగా ఆంధ్రప్రభ ఎడిటర్ శ్రీ కార్లపంక శేశ్వరరావుగారినీ, ఉపన్యాసకులుగా శ్రీయుతులు జి. జి. మునుస్వామి, తుమ్మల సీతారామమూర్తి ప్రభృతులను ఉపన్యాసకులుగా ఆహ్వానించబడినారు. తగు సమ్మానాలన్నీ జరుగుతున్నవని ప్రకటనలో వున్నది.

వీటిని ఉపయోగించి ఆనందంపొందండి

నికరమైన కంగుతు అరికి కాంతి మన్నికగల ఆకారకల తగినవని
అనేకరకములైన ఆకర్షణీయమైనవంగల అలో అందించిన అన్ని రకములైన తీర్మాన ప్రతి బల్లలో మీద - రేతో పేపరైనా, మిల్లులో తయారైనవైనా - నరమైన రేట్లకు మిషిగా ప్రింటింగు పనులు చేసి దము.

TORCH
నేత్ ఇండియన్ ప్రింటింగ్ అండ్ టైయింగ్ వర్క్సు
నెం. తుళ్వరన్ కోయిల్ వీధి, ఈరోడ్డు.

వివరములకు టోకు వర్తకులకు వ్రాయండి:
కామధేను టెక్స్టయిల్సు,
నెం. తుళ్వరన్ కోయిల్ వీధి, ఈరోడ్డు.

B.E.W.

లోకో టెండర్లు; స్టోరేజి టాంకులు 700 ల టన్నుల కెపాసిటీవరకు తయారు చేయువారు

తాపడములో నిపుణులు

ఇనుము, ఇత్తడి పోత పోయువారు మెరైన్ మరియు జనరల్ ఇంజనీర్లు.



బిన్నీస్ ఇంజినీరింగ్ వర్క్సు లిమిటెడ్.
స్ప్రింగ్ హౌజ్ రోడ్డు, మదరాసు
టెలిగ్రాం "BINEW" పోస్టు బాక్సు నెం. 1855 టెలిఫోన్ నెం. 30089/2558

For a lovely drive...ride a
DE SOTO
DIPLOMAT
1952

To see the new 1952 De Soto is to fall in love with it. Your first ride in it will be an experience long to be remembered. Such smoothness, such performance, and such beauty! DE SOTO—every ride a revelation. Contact the nearest dealer



THE PREMIER AUTOMOBILES LIMITED

FACTORY: AGRA ROAD KURLA. H. O: CONSTRUCTION HOUSE, BALLARD ESTATE, BOMBAY.
SISTAS PAL-68.

Dealers ANAND AUTOMOBILES, Nawaz Mansion, 36/B, Mount Road Madras.

ప॥ గోదావరి జిల్లా బోర్డు సమావేశం

పలుప్రాంతాలలో ఆస్పత్రులు నెలకొల్పడానికి తీర్మానం

ఏలూరు, డిసెంబరు 20. ప. గోదావరి జిల్లాబోర్డువారు ఈనెల 18 వ తేదీ మధ్యాహ్నం ద్వారకా తిరుమలలో, శ్రీమాగంటి సీతారామదాసుగారి అధ్యక్షతన సమావేశమైనపుడు, సభాప్రారంభంలో వే సమావేశాన్ని కీ॥ శే॥ శ్రీ పాటి శ్రీరాములుగారిపట్ల గౌరవ సూచకంగా నిమిషాలు నిలబడి వాయిదా వేశారు. అనంతరం సమావేశమై బోర్డువారు శ్రీరాములుగారిని తిలితిమ హృదయపూర్వక సంతాపాన్ని వెలిబుచ్చుతూ, వారు కోరిన ఆంధ్రరాష్ట్రాన్ని సత్వరమే ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ తీర్మానించారు.

శ్రీ శ్రీరాములుగారు పరమపదించిన రోజు అనగా 16 వ తేదీని బోర్డు కార్యాలయం యూ పి పనిచేసిన బోర్డు అధ్యక్షుని సౌజన్యము ఆమోదిస్తూ ఆ రోజుకు ప్రత్యామ్నాయంగా మరో సెలవురోజు కార్యాలయం పని చేయవలసిందిగా నిర్ణయించారు.

బోర్డువారు తిమ 1951-52 సం॥ నివేదికను గురించి చర్చించి, నివేదికను ఏకగ్రీవంగా ఆమోదిస్తూ, నివేదిక కాలంలో బోర్డు పరిపాలనను కడు సమర్థతతో నూ, ప్రజారంజకంగానూ, సక్రమంగానూ నిర్వహించినందుకు అధ్యక్షులవారి పభినందిస్తూ శ్రీ పెద్దిరెడ్డి సత్యనారాయణగారు ప్రతిపాదించిన తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. శ్రీ తుమ్మలపల్లి వీరభద్రరావుగారు తీర్మానాన్ని బలపర్చారు.

బోర్డువారు కొత్తగా ఈ క్రింద తెలుపబడిన 28 ప్రదేశాలలో మాతాశిశుసంరక్షణాలయాలను స్థాపించడానికి తీర్మానించారు. (1) గోకవరం, (2) గుండుగొలను, (3) పత్తికోళ్ళంక. (4) చాగల్లు, (5) మద్దూరు, (6) పంగిడిగూడెం, (7) ఎలమంచిలి, (8) పెంట, (9) కొయ్యలగూడెం, (10) తాళ్ళపూడి, (11) దొంగరావిపాలెం, (12) ఆరవల్లి, (13) అడివికొళ్ళు, (14) రామన్నపాలెం, (15) కోకవరం, (16) ప్రగడవరం, (17) యాదవోలు, (18) దూబచర్ల, (19) యండగండి, (20) పిప్పర, (21) మలకపల్లి, (22) దుద్దుకూరు, (23) కోయమామిడి.

పెట్టే పేట,- తడికలపూడి, ప్రత్తిపాడు గ్రామాల్లో కొత్తగా బోర్డు తరఫున గ్రంథాలయాలు స్థాపించవలసిందిగా బోర్డు కోరినమీదట గ్రామంలోని పంకటరెడ్డి పేపాసదనం ఆ గ్రంథాలయాన్ని రు 25,000 కిమ్మతుగల భవనం, పీఠములు, పుస్తకాలతో సహా ఉచితంగా స్వీకరిస్తు బోర్డువారు ఆ నడిపేందుకూ అంగీకరించారు.

భీమడోలు గ్రామంలో శ్రీకొండకృష్ణం రాజాగారి కుమారుడు పర్వినారాయణ రాజుగారు, తమతండ్రిగారు తమపోదరుని స్మారకచిహ్నంగా కట్టించిన రు 2500 0 ఖరీదు చేసే భవనాన్ని, బోర్డువారికి ఉచితంగా యిచ్చారు. బోర్డు వారి భవనాన్ని స్వీకరించి అందులో ఒక రూరల్ డిస్పెన్సరీని, మాతాశిశు సంరక్షణాలయాన్ని స్థాపించేందుకు తీర్మానించారు.

జిల్లాలో వివిధవైద్య కేంద్రాలు, మాతాశిశుసంరక్షణాలయాలలో పనిచేస్తున్న హాస్పిటల్ క్లర్కులు పటర్నిటీ అసిస్టెంట్లు, ఆయాలు మొదలైనవారికి బోర్డువారు ఉచితంగా దుస్తులు మంజూరుచేస్తూ యిందు నిమిత్తం రూ. 5000 మంజూరు చేశారు.

అత్తిలిలోని జిల్లాబోర్డు రూరల్ డిస్పెన్సరీని ప్రభుత్వంవారికి అప్పగించేందుకు తీర్మానించారు.

ఏలూరు తాలూకా కనిపారప్పేట గ్రామంలో వచ్చే జూలైనుంచి క్రొత్తగా ఉన్నత పాఠశాల స్థాపించేందుకు తీర్మానించారు. జిల్లా బోర్డు తాలూకు రైల్వేస్టేషను నిధినుంచి గణపవరం ఉన్నత పాఠశాల భవన నిర్మాణానికి నిమిత్తం రు. 10,000 కొప్పాక ఉన్నత పాఠశాల భవన నిర్మాణ నిమిత్తం రు. 80,000 ధర్మాజీపూడెం ఉన్నత పాఠశాల భవన నిర్మాణం నిమిత్తం రు 80,000 జిల్లాలో స్థాపించబోయే క్షయరోగ నివారణాలయం నిమిత్తం రు. 100,000 కూడుకో నిధ్య వలసినదని ప్రభుత్వాన్ని కోరారు.

భీమవరంలోని పాత తాలూకా బోర్డు కార్యాలయాన్ని, దానిలో స్థలాన్ని సుమారు రు 1,84,000 ఖరీదు చేసే ఆస్తిని తనకు యివ్వవలసిందిగా భీమవరం మునిసిపాలిటీ తెలిపిన కోరికను బోర్డువారాలోచించి, పై ఆస్తిలో భవనమున్న స్థలంకాక మిగతా ఖాళీ స్థలంలో సగం భీమవరం మునిసిపాలిటీ వారికి ఉచితంగా ఇచ్చివేసేందుకు మిగతా స్థలమూ, బిల్డింగూ మళ్ళా ఎన్నడైనా తాలూకాబోర్డులు ఏర్పాటైతే తిరిగియిచ్చివేసే షరతుమీద ఇచ్చేందుకూ, యీ షరతుప్రకారం యివ్వడం చట్టసమ్మతం గా వీలులేకపోతే, ఆ ఆస్తి బోర్డుఅధీనంలోనే ఉంచుకొనేందుకూ తీర్మానించారు ఈ భవనంలో వున్న బోర్డుగ్రంథాలయాన్ని దానివిర్వాహణనూ కూడా మున్సిపాలిటీవారికి యిచ్చి వేశారు విడివడపోలు హైస్కూలు స్థలంలో 800 గజాలు ఫైర్ సర్వీసు స్టేషనునిమిత్తం మంజూరుచేశారు. వ్య. మి.

క్రీడారంగం:

400 మైళ్ల సైకిల్ పందెంలో ముంతాజీర్ సామర్థ్యం

నాలుగో అంచెలోకూడా మొదటి స్థానం

వెస్టిండీస్‌కు ఇండియా క్రికెట్ జట్టు పయనం

హైదరాబాద్, డిసెంబరు 28: ఇప్పటికే రాష్ట్రంలో జరుగుతున్న 400 మైళ్ల సైకిల్ పందెంలో హెచ్. ఎస్ ముంతాజీర్ ప్రత్యేక సామర్థ్యాన్ని చూపుతున్నాడు మొదటి అంచెనుంచీ విలుపుకుని వస్తున్న మొదటి స్థానాన్ని ఈ వేళ నాలుగో అంచెలోకూడా అతడు నిలబెట్టుకున్నాడు నాలుగో అంచెలో ముంతాజీర్ ఉద్గిర్ నుంచి నాందేడుకు (78 మైళ్లు) 4 గంటల 40 నిమిషాలలో రాగలిగాడు.

ఎం. గోపాల్ రెండవవాడుగానూ, రామస్వామి మూడవవాడుగానూ వచ్చారు.

వెస్టిండీసుకు ఇండియా క్రికెట్ జట్టు ప్రయాణం

బొంబాయి, డిసెంబరు 28: వెస్టిండీసులో పర్యటన జరిపేనిమిత్తం ఇండియా క్రికెట్ జట్టు నేడు లాంటా క్లూలో నుంచి విమానంలో బయలుదేరింది ఇది ఇప్పుడు లండన్ నల్లి 26 వ తేదీన ఓడలో సౌథాంప్టన్ నుంచి బయలుదేరి జనవరి 6 వాటికి వెస్టిండీస్ చేరుకుంటుంది. విజయ మర్చెంట్ వంటి క్రికెట్ యోధులు, క్రికెట్ కంట్రోల్ బోర్డు కార్యదర్శి ఎ. ఎన్. ఘోష్, అనేకమంది అభిమానులు విమాన వాకాశ్రయం దగ్గర వీడ్కోలు ఇచ్చారు.

ఈజట్టులో ఉన్నవారు-విజయ్‌హజారే (కెప్టెన్) వి మంజరేకర్ (వైస్ కెప్టెన్) డి. జి. ఘడ్కర్, పి. ఆర్. ఉమ్రిగర్, వి. ఎల్. మంత్రేకర్, ఎం. ఎల్. జాస్సీ, ఎస్. పి. గుప్తే, జి. వి. కడ్కరీ, పి. జి. జోషీ, పి. రాయ్ డి. కె. కైక్వాడ్, ఎస్ కన్నయిరాం ఇ ఎస్. మూకా, జి.ఎస్. రామచంద్, డి. హెచ్. శోధన్.

16 వ వాడుగా మంచి కౌలర్‌ను పంపదలచామని, దీనికోసం గులాం అహమదును మళ్ళీ కోరటం జరుగుతుందనీ, క్రికెట్ కంట్రోలుబోర్డు కార్యదర్శి ఘోష్ ప్రకటించారు. పి. రాయ్ స్వామి మూ నేజరుగా వెళ్లారు.

ధ్యాన్‌చంద్ హాకీ సెమి ఫైనల్సులో మళ్లీ డ్రా

న్యూఢిల్లీ, డిసెంబరు 28: ధ్యాన్‌చంద్ కప్ హాకీ టూర్నమెంటు రెండవ సెమిఫైనల్సులో నిన్న డ్రా చేసిన బెంగుళూరు హిందుస్థాన్ ఏర్ క్రాఫ్ట్, బొంబాయి సెంట్రల్ రైల్వేజట్లు ఈ వేళకూడా డ్రా చేసినవి. ఇద్దరూ చెరో 4 గోలులని చేశారు. తిరిగి రేపు ఆటజరుగుతుంది.

నేషనల్ టెన్నిస్ చాంపియన్‌షిప్పు

కలకత్తా, డిసెంబరు 28: నిన్న ఇక్కడ ప్రారంభమయిన నేషనల్ టెన్నిస్ చాంపియన్‌షిప్ పోటీలలో ఈ వేళ మరి 30 ఆటలు జరిగినవి. పురుషుల సింగిల్సులో మొదటి, రెండు రౌండ్లు డబుల్సులో రెండవరౌండూ స్త్రీల సింగిల్సులో మొదటి రౌండూ పోటీలు జరిగినవి. జాతీయ సింగిల్స్ పోటీలుకూడా ప్రారంభమైనవి.

ఈ వేళ ఇంగ్లండ్ నంబర్ వన్ పి. హోకాంబ ఎస్. పగ్గార్ చాలా ఇబ్బంది పెట్టారు. ఒక ఆటను పర్గార్ గెలవగా, మూడింటిని హోకంగెలిచారు. (6-3, 5-7, 1-6, 2-6).

డిసెంబర్ 26 మంచి అహ్మదులై నగర్‌లో సౌత్ జోన్ యూనివర్సిటీల టెన్నిస్ పోటీలు జనవరి 1 వరకూజరుగుతవి ఆంధ్ర, అన్నామలై, బొంబాయి, సింహళం, సుజరోత్, కర్నాటక, మద్రాసు, మైసూరు, వాల్తేరు, ఉస్మానియా, తిరువాన్కూర్ యూనివర్సిటీలు ఇందులో పాల్గొంటున్నవి.

అఖిలభారత బాడ్మింటన్ చాంపియన్‌షిప్ పోటీలు లక్నోలో జనవరి 18 నుంచి ఫిబ్రవరి 2వరకూ జరుగుతవి. ఫిబ్రవరిలో కలకత్తాలో జరిగే ఇండియా లేబుల్ టెన్నిస్ చాంపియన్‌షిప్ పోటీలలో ప్రపంచ నంబర్ వన్ కాటో (జపాన్), ప్రస్తుత తూర్పిండియా హోల్డర్ టి. హయాషీ(జపాన్), సింగపూర్ లో కాటోను ఓడించి ఆసియా చాంపియన్ గావచ్చిన చంగ్ షికింగ్ (హాంకాంగ్), పూకీసాంగ్ (హాంకాంగ్), జెకోస్లవేకియా విపుణులు టెజేబా, ఆండ్రియాడెస్ మొదలైన ప్రముఖులు పాల్గొంటారు.

కామాలయమార్గదర్శకుడు టెన్నిజ్‌కి సన్మానం

పాట్నా, డిసెం 28: ఎవరెస్టు శిఖరాన్ని ఎక్కటానికి ప్రయత్నించినిపుణులైన రెండవ స్విట్జర్లాండ్ జట్టు నేడు ఖాట్మాండూ నుంచి విమానంలో ఇక్కడకు వచ్చింది. అనేక హిమాలయారోహక బృందాలకు మార్గదర్శిగా ఉండి, అన్నిటికన్నా ఎక్కువ ఎత్తుకి వెళ్లకలిగిన బహు కొద్దిమందిలో ఒక్కడైనట్టి టెన్సింగ్ షెర్పాజాతీయుడు టెన్సింగ్ కూడా వీరితో పాటుగా వచ్చాడు ఇతడు స్థలమయిన డార్జిలింగ్‌కు పిడతాడు

టెన్సింగ్ నైపుణ్యానికీ, ధైర్యసాహసాలకూ మెచ్చుకుని నేపాల్ ప్రభుత్వం నిన్న ఒక కంచుపతకాన్ని బహూకరించింది (ఎవరెస్ట్ నేపాల్, టిబెట్‌లకు పరిహద్దుగా ఉన్నది.) ఈ పతకంమీద ఎవరెస్టు శిఖరం, దాని పరిసర హిమాలయశ్రేణులు చిత్రించబడి ఉన్నవి. ఎవరెస్ట్ శిఖరంమీద త్రిశూలం ప్రతిష్ఠించబడినట్లుగా కూడా చిత్రించబడ్డది అడుగున సంస్కృతంలో 'జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసీ' అనే శ్లోకపుచరణం వ్రాయబడ్డది.

టెన్సింజ్ కొంతకాలం జ్వరంతో ఉన్నాడు స్విస్ జట్టు ప్రయత్ని విధానాలను తెలియజేయటానికి అతడు వివరించాడు. కష్టసాధ్యాలను గురించి ప్రశ్నించగా ఎవరెస్టును యెక్కటమన్నది పూర్తిక్లిష్టాలతో కూడివున్నది. కనుక, దానికి అంతా సిద్ధపడేఉంటారని అతడన్నాడు. పైకి వెళ్లినప్పుడు తనకుకూడా ఊపిరి పీల్చుకొనటమే కష్టమయిపోయిందని అన్నారు

రెండవ స్విస్ జట్టు 26680 అడుగుల వరకూ ఎక్కగలిగింది. ఈ ఏడాదిలో నే వచ్చిన మొదటి స్విస్ జట్టు 28210 అడుగుల వరకూ చెళ్లకలిగింది. ఇంతవరకూ ఎవరూ ఇంత ఎత్తుకు వెళ్లలేదు

ఆస్ట్రేలియా-దక్షిణాఫ్రికాటెస్టు

మెల్బోర్న్, డిసెంబర్ 24: ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికాలకు ఈ వేళ ప్రారంభమయిన రెండవ టెస్టు క్రికెట్‌లో లంచి వేళకు దక్షిణాఫ్రికా 4 వికెట్ల నష్టానికి 71 పరుగులు చేసింది.

పార్కు ఫెయిర్ ప్రదర్శనలు

న్యాయమూర్తి సోమసుందరం గారిచే ప్రారంభోత్సవం

మదరాసు, డిసెంబరు 24: దక్షిణ ఇండియా వ్యాయామ సంఘం యూజమాన్యమున ప్రతి సంవత్సరం జరిగే మదరాసు పార్కు వేడుకలు పారిశ్రామిక ప్రదర్శనముల ప్రారంభోత్సవం యీవారి ఉదయం వ్యా॥ సోమసుందరంగారు సంఘ భవనంలో జరిపారు. ఆ వేళ మంది సంఘ సభ్యులు యితర అతిథులు సభినలంకరించారు.

శ్రీ వి. యం. రామస్వామి మొదలియారుగారు సంఘంవారు పార్కు వేడుకలు జరపటానికి మొదలు పెట్టే యిప్పటికి 48 యేండ్లు, పారిశ్రామిక ప్రదర్శనం మొదలై 25 యేండ్లు అయినవని చెప్పారు. ఇతర జాతీయ అంతర్జాతీయ వ్యాయామ క్రీడలలో పాల్గొనటానికి ప్రత్యేక నిపుణులకు అవకాశం ఉన్నదనియు అయితే యీ వేడుకల సందర్భంలో పడుపబడే క్రీడలందు యేమో తెలియని సామాన్య జనులు యితరం పాల్గొని కులాసాగా తిమ కష్టాలను కొంతసేపైనా మరచటానికి అవకాశం కలుగుతున్నదని అన్నారు. ఆ ఉద్దేశ్యంతో నే సంఘమువారు యీ వేడుకలను ప్రతిసంవత్సరము ఏర్పాటు చేస్తున్నారని తెలుపుతూ వ్యా॥ సోమసుందరంగారిని పార్కు వేడుకల ప్రారంభోత్సవం జరుపమని ఆయన్ను కోరారు.

వ్యా॥ సోమసుందరం గారు మదరాసు 48 వ పార్కు వేడుకలు 25 వ పారిశ్రామిక ప్రదర్శనం ప్రారంభోత్సవం జరపటానికి సంఘమువారు తిమ్ము ఆహ్వానించినందుకు కృతజ్ఞత తెలుపుతూ తిమ చిన్నవాటనుండి యీ వేడుకలు క్రిస్‌మస్ సమయంలో జరుపటమంటే నాకు చాలా యిష్టమని అన్నారు. ఈ ప్రదర్శనములు వేడుకనిమిత్తమే కాకుండా విజ్ఞానాభివృద్ధికి పయితం ఉపకరిస్తున్నదనియూ వారు చెప్పారు. సంఘమువారు యిటువంటి వేడుకలు ప్రదర్శనమును చాలా బాగా అనేక యేండ్లనుండి నిర్వహిస్తున్నందుకు అభినందించి యీ సంవత్సరం ప్రదర్శనము జయప్రదముగా జరుగగలదని ఆశిస్తూ, ప్రదర్శనమును ప్రారంభించినట్లు ఆయన ప్రకటించారు.

శ్రీ పత్రికాల వెంకట్రామ్‌గారు ధన్యవాదాలర్పించిన తరువాత కార్యక్రమం ముగిసింది

బెంగుళూరు తెలుగు విజ్ఞాన సమితి వార్షికోత్సవం

బెంగుళూరు, డిసెంబరు 20: తెలుగు విజ్ఞాన సమితి వార్షికోత్సవం ఈ నెల 10, 11 తేదీలలో శ్రీ కె. భాస్కరయ్యగారి అధ్యక్షతన జరిగింది సమితి పిల్లలకూ పెద్దవారికూ వేరు వేరు పరీక్షలు, సైన్సు ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన తెలుగువిద్యార్థులు ఈ 2 రోజులు నిర్వహించిన హాస్య, ప్రదర్శనలు జరిపారు. "ఫిల్తే డిలాయిన్" అన్నవి నాటికలు ప్రదర్శించారు కుమారి లక్ష్మి కార్యదర్శిని శ్రీమతి వి. సువాలక్ష్మిగారు యీ ప్రదర్శనలు ఏర్పాటుచేశారు. శ్రీ నిడదవోలు వెంకట్రావు, కెప్టన్ రావు, మున్నగు ప్రముఖులు విచ్చేశారు. నాటికల్లో పాలుగొనటంచేసిన వారికి బహుమతులిచ్చారు.

చిన్నమ్మరెడ్డిపాలెం పంచాయితీ ఎన్నికలు

మదరాసు. డిసెంబరు 28: నిడుబోలుదిగ్గర చిన్నమ్మరెడ్డిపాలెంలో కొట్లాటలవల్ల పంచాయితీ ఎన్నికలు అగిపోయాయి నేనియం నేనూ పత్రికల్లో చదివామనీ, వివరాలకొరకు స్థానికాధికారులకు (వారామని స్థానిక పాలన మంత్రి శ్రీ పాయకంటి శంకరరెడ్డిగారు ఇవ్వాళ పత్రికావ్రతినిధులతో అన్నారు.

పంచాయితీ ఎన్నికల్లో బహిరంగ ఓటింగ్ పద్ధతి అనుసరించటంవల్ల ఇల్లాంటికొట్లాటలు జరిస్తాయని ప్రతినిధులనగా రహస్యపద్ధతి ఎన్నికలైనా పరి కొట్లాటలు తప్పవని అన్నారు.

భారత ఆర్థికవేత్తల సభ

త్రివేంద్రం, డిసెంబరు 22: దేశంలో జీవితప్రమాణం హెచ్చేందుకు వీలుగా, దేశం సంపన్నుల నిన్నింటిని సమాహారపరచి, ఆర్థిక వేత్తలంతా ఒక పథకాన్ని తయారు చేస్తే బాగుంటుందని, 55 వ అఖిలభారత ఆర్థిక మహాసభను ప్రారంభిస్తూ తిరువాన్‌కూర్-కొచ్చిన్ రాజప్రముఖ్ సూచించారు

ఈ సభికులచ్చిన ప్రతినిధులకు స్వాగతం ఇస్తూ తిరువాన్‌కూర్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఏ రామస్వామి మొదలియారు, ఆర్థిక వేత్తలు రాజకీయ పక్షాలకు అతీతంగా వుండాలని, దేశానికి ఉపయోగపడే ఒక కొత్త ఆర్థిక సిద్ధాంతాన్ని ఆలోచించాలని కోరారు

మదరాసు మార్కెటు వేరుసెనగ వ్యాపారం

మదరాసు, డిసెంబరు 22: వేరుసెనగ నూనె ధర యీ వారం రెండో భాగమునందు రూ 315 నుండి రూ 300 లకు వారాంతమున తగ్గింది. డిశంబరు జనవరి పరుకు కూడా నామకహారు 305 తో మొదలై డిశంబరు పరుకు రూ 301 జనవరి పరుకు రూ 297 ఫిబ్రవరి పరుకు రూ 300 ల ప్రాంతంలో ఉండినట్లు శ్రీ పాటి శ్రీరాముల మరణము పర్యవసానముగా సంభవించిన అల్లరులవల్ల ఆంధ్ర దేశంలో బండ్ల రాకపోకలు చేక వ్యాపారం యేమీ జరుగలేదు దక్షిణాదిన వృద్ధాచలంలో తప్ప యితర చోట్లలో కొత్త పంట పరుకు విశేషంగా రావటానికి మొదలు పెట్టలేదు. మదరాసుకు పరుకు రావడం రోజుకు 400 వరకు పెరిగినది. అయితే ధర యాత్రం కదిరి పరుకు రూ 152 "పీపట్సు" రకం రూ 150 ప్రాంతాన నిలుకడగా ఉంది.

1952 జూలై డిశంబరు మధ్య అర్థ సంవత్సరానికి యివ్వబడిన నూనె ఎగుమతి కోటాలో నిలవ యుండిపోయిన పరుకు పంపటానికి బోనస్ కోటాలు పంపటానికి ప్రభుత్వంవారు గడువు 1953 మార్చి 31 వ తేదీవరకు పెంచియున్నారు.

తోళ్ల వ్యాపారం

బ్రిటను కొనుగోలుదార్లనుండి చేరం తక్కువైనందున ఆవుదూడ చర్మములకు కొంత గిరాకితగ్గి ధర కొద్దిగా మందగించింది. ఇదే కారణముచే మదరాసుకు తోళ్లసప్లయి కూడా కొంత మందంగా నుండినవి. ప్రస్తుతం మదరాసు ధరలు లండన్ ధరలకంటే యెక్కువగనే వున్నవి. లండన్ వ్యాపారస్థులు తిక్కువ ధరకు పరుకు కోరుతున్నందున విశేష వ్యాపారం జరగలేదు. తోళ్ళలో బరువైన పరుకు ధర గత వారంకంటే పౌనుకు 8 పెన్నీలు, తిక్కువ బరువు రకం 1 పెన్నీ తగ్గింది పదును చేసిన గేద చర్మములు రావడము చేరం జరగడము ఈ వారంలో మందంగానే ఉండినది. ఒక ముఖ్య ఎగుమతిదారుని వ్యాపారం విఫలమైనందున పగును చేసిన గొర్రె మేక చర్మముల చేరం స్తబ్దంగా ఉండింది. పదును చేయనిగొర్రె, మేక చర్మాలు వెల రూ. 50 వరకు తగ్గిపోయింది.

దొంగల ముఠా

మాదుపేరు, డిసెంబరు 20. ఇప్పటికి పదిరోజులనుంచి పశ్చిమగోదావరి గ్రామంలో దొంగలు విచ్చల విడిగా తిరుగుతున్నారు. ఈ నెల 17 వ తేదీ రాత్రి శ్రీ దుబే వెంకన్న గారింట్లో యిద్దరు దొంగలు ప్రవేశించగా ఒక చోరుడ్ని పట్టుకుని బంధించారు. రెండవ దొంగ పట్టుకున్నవారి కంటికింద కత్తితో పొడిచి పారిపోయినాడు పట్టుబడిన దొంగను పెనుగొండ పోలీసు స్టేషనుకు పంపించారు. దర్యాప్తు జరుగుతున్నది.

కర్నూలుజిల్లా ఇరిగేషన్ స్టాండింగు కమిటీ

పత్తికొండ, డిశంబరు 21: ఇక్కడ 18 వ తేదీన జరిగిన జిల్లా ఇరిగేషన్ మహాసభలలో ఆమోదించబడిన తీర్మానములలోని ప్రాజెక్టుల సాధించడానికి ఆహ్వానసంఘమువారు ఈ దినవ సభ్యులతో, జిల్లా ఇరిగేషన్ స్టాండింగు కమిటిని యేర్పరచినారు.

ఆ సభ్యుల పేర్లిని శ్రీయుతులు ఆర్. సూర్యనారాయణరావు (మదరాసు) బి. పి. శేషారెడ్డి, యస్. వెంకటసుబ్బయ్య (మాజీ. యం. యల్. ఎ.) కే పురుషోత్తమరెడ్డి (జిల్లాబోర్డు సభ్యులు పుచ్చకాయలబండి) డా॥ వెంకటరత్నం (ప్రెసిడెంటు, జిల్లాకాంగ్రెసుకమిటి) బి. పి. వాగిరెడ్డి (కార్యదర్శి) పెంజేకంటి వెంకటసుబ్బయ్య (మాజీ యం. యల్. ఎ. బనగానిపల్లి) పి. పుల్లారెడ్డి (యం. యల్. ఎ.) పందికొట్టూరు ఆర్. కె. రామలింగారెడ్డి (తిరువెళ్ల) పి. రంగారెడ్డి (యం. యల్. ఎ.) గిద్దలూరు, వి. వి. సుబ్బారెడ్డి (ప్రెసిడెంటు, జిల్లాబోర్డు) కోయిలకుంట్ల.

సురాపానం చేసిన స్త్రీ

పార్వతీపురం, డిసెంబరు 20. ఈ నెల 20 వ తేదీన ఇక్కడ ధనికవర్గమునకు చెందిన సుప్రసిద్ధ వేశ్య స్త్రీ పారాయి (శ్రాగి తన యింట్లో పుండగా స్థానిక ప్రాహిబిషన్ సబ్ ఇన్స్పెక్టరు శ్రీ కె. రామారావుగారు తన సిబ్బందితో చాలా పొద్దుపోయాక ఆమెను పట్టుకొని అరెస్టు చేశారు. ఆమె ఇల్లు బోడా చేయగా ఒక గాజు కాయతో సారా కూడా దొరికింది. సారా త్రాగినట్టు నన్ను, యింట్లో సారాయి దొరికినందుకు నన్ను అరోపణలు చేస్తూ ఆ స్త్రీపై కోర్టులో చార్జీ దాఖలు చేశారు.

సోడా నీటి వ్యాపారస్థులకు!!



దక్షిణదేశములోని మా ఖాతాదార్ల కోరిక్యార్థము మేము మద్రాసులో ఒక బ్రాంచి ఆఫీసు ప్రారంభించితిమి.

చవకపైన ధరల్లో నలవినంత స్టాకు లభించగలదు.

(ఎ) వర్దార్ Co 2 గ్యాసు వివిధ పరిమాణాల సిలిండర్లలోనూ
(బి) వీలం గోరీ గల టెండామార్కు సోడా బుడ్లను.

వర్దార్ కార్బనిక్ గ్యాస్ కంపెనీ లిమిటెడ్‌కు సర్ ఎజెంట్లు

ఈసూఫాలీ మహమదాలి & కంపెనీ.

(స్థాపితము. 1845)

అప్పారావుగారితోట కాంపౌండ్, 84, పైడెమ్సుహోమ్సు రోడ్డు, మద్రాసు.

హెడ్ ఆఫీసు: 102/104 భూపారి మొహల్లా, బొంబాయి. 3

పాకిరిక్, సోడామెషను, ఎస్సెన్సు, సోడావ్యాపారమునకు కావలసిన అన్ని అవసరములు విక్రయించువారు.

(మీ ఉత్తరాలు ఇంగ్లీషులోనే వ్రాయండి.)

కిర్లోస్కర్ 5 హెచ్. పి



కిర్లోస్కర్ "కొయానా"

పవర్ చౌకుగానుగ

మా నెం 3 పవర్ & షరర్ చౌకుగానుగ రకమునకు చేర్చబడినది కరెంటు బల్బు, పెట్టుబడి మొత్తం తక్కువ. కేటలాగు అడగండి.

కొయానా

పవరు చౌకుగానుగ

కిర్లోస్కర్ బ్రదర్సు, లిమిటెడ్,

కిర్లోస్కర్ వాడి (ఏ తా రా)

వాడవాడలా శ్రీరాములుగారి నిర్యాణానికి సంతాప సభలు

మచిలీపట్టణం, డిసెంబరు 17:— కృష్ణాజిల్లా కాంగ్రెసు కమిటీ కార్యదర్శి శ్రీ మండలి వెంకటకృష్ణారావుగారు, శ్రీ పాటి శ్రీరాములుగారి మృతికి తిమ సంతాపం తెలియజేస్తూ యిలా ప్రకటిస్తున్నారు.

"బాబూజీ ప్రియతమ్యులు, త్యాగధనులు, అయిన శ్రీ పొట్టి శ్రీరాములుగారు మరణించారన్న వార్త యావద్భారతావనిని అందోళన పరిచింది. ఈ పుణ్యపురుషుడు మరణించుట ఆంధ్రజాతి దురదృష్టం. ఆంధ్రుల చిరకాలమ వీరి పవిత్రనామమును స్మరించుకుని పూజించుకొనగలరు.

శ్రీ రాములుగారి ఆశయం త్వరలో సిద్ధించనున్నది. తిమిళులకు, ఆంధ్రులకు మద్రాసు విషయమై ఒక ఒప్పందం కుదురునట్లు చేయడం అందరికీ సుంచిది.

శ్రీ రాములుగారి నిర్యాణానంతరం కల్లోలాలు చెలరేగినవి. ఇవి శ్రీరాములగారి సిద్ధాంతమునకు వ్యతిరేకము కావున ప్రజలు శాంతియుతంగా నే అన్ని "పరిష్కారంచుకో వలసినదిగా కోరుచున్నాను."

ఆంధ్రమహాసభ సంయుక్త కార్యదర్శి ప్రకటన

ఆంధ్రమహాసభ సంయుక్త కార్యదర్శి శ్రీ మల్లెల శ్రీ రామ మూర్తిగారు ప్రధాని నెహ్రూ ప్రకటనపట్ల హర్షం తెలుపుతూ ఒక ప్రకటన చేశారు. గతాన్ని విస్మరించి విచారణకు వస్తున్న న్యాయమూర్తి వాంచూగారితో నిక్షిభావంతో సహకరించి 1953 ఎప్రిల్ నాటికి ఆంధ్రరాష్ట్ర నిర్మాణం జరిగేటట్లు చూడడమే ఆంధ్రనాయకుల ప్రస్తుత కర్తవ్యమనీ మద్రాసు సమస్యను విస్తృతభావంతో మాట్లాడే ప్రజలున్న మద్రాసునగర పౌరుల ప్రస్తుతం సహరి చేయడం సమంజసమనీ కోరదు నాయకులు కోరుతున్నట్లు ఆనగరాన్ని కమిషనర్ రాష్ట్రం చేస్తే మంచిదేనని, మద్రాసుకోసం రాష్ట్రం వదులుకోవడం విజ్ఞతకాదనీ, రాష్ట్రం ఏర్పడ్డతరువాతమద్రాసులోనిఆంధ్రుల భవిష్యత్తులు గురించి కృషి చేయవలసనీ ప్రకటనలో వున్నది

కృషికార్ లోక్ పార్టీ నాయకుల సంతాపం

మా చెర్ల మంచి కృషికార్ లోక్ పార్టీ నాయకులు శ్రీ కట్టిశెట్టి రామయ్య చౌదరిగారు శ్రీ పొట్టి శ్రీరాములుగారి నిర్యాణానికి తిమ విచారం వెలిబుచ్చుతూ, ఆంధ్ర తమిళ నాయకులు ప్రధాని నెహ్రూ సమక్షంలో సమాచేశమై తిమ విభేదాలు పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

గుంటూరుజిల్లా కృషికార్ లోక్ పార్టీ కన్వీనరు శ్రీ బి. వి. శివయ్యగారు శ్రీ పొట్టి శ్రీరాములుగారికి జోహార్లర్పిస్తూ యిక పై నా రాష్ట్రసిద్ధికి నాయకులు కృషి చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు.

పరుచూరు సుబ్రహ్మణ్యంగారి నాసుభూతి

ప్రాంతీయ వాణిజ్యమండలి అధ్యక్షులు శ్రీ పరుచూరు సుబ్రహ్మణ్యంగారు శ్రీ పొట్టి శ్రీరాములుగారి నిర్యాణానికి తిమ హార్దిక సానుభూతిని తెలియజేస్తూ ఒక ప్రకటన చేశారు.

శ్రీ త్రిపురమల్లు లక్ష్మయ్య గుప్తగారి సంతాపం

జిల్లా ఆంధ్రమహాసభ కార్యదర్శి శ్రీ త్రిపురమల్లు లక్ష్మయ్య గుప్తగారు శ్రీ పొట్టి శ్రీరాములుగారి నిర్యాణానికి తిమ సంతాపం తెలుపుతూ, యిక పైనా వాయకులంతా యేకం కావలెనని ప్రకటిస్తున్నారు.

బెంగుళూరు తెనుగుబాలల సంతాపం

ఆంధ్ర పారస్వతి బాలసంఘంవారు 23 వ తేదీ సమాచేశమై శ్రీ పొట్టి శ్రీరాములుగారి మరణానికి తిమ తీవ్ర సంతాపం ప్రకటిస్తూ తీర్మానించారు. చి॥ వారాయణవిద్యా॥ శ్రీ కంకశాస్త్రిలు, గారలు శ్రీరాములుగారి త్యాగాన్ని ప్రశంసిస్తూ మాట్లాడారు.

జాతీయముస్లిం నాయకుని సంతాపం

ఆంధ్రజాతీయ ముస్లిం మహాసభా ఆహ్వానసంఘాధ్యక్షులు డాక్టరు యం. ఏ. ఖాన్‌గారు శ్రీ పొట్టి శ్రీరాములుగారి నిర్యాణానికి తిమ సంతాపంప్రకటిస్తూ, శ్రీరాములుగారు ఆంధ్ర గౌతమబుద్ధులనీ, వారి ఆశయ సాధనకై ముస్లిం సోదరులంతా కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

విద్యార్థి సమ్మేళన కన్వీనరు సంతాపం

ధర్మజీవి, మహర్షి, శ్రీ పొట్టి శ్రీరాములగారు ముల్కోటి ఆంధ్రుల వాంఛకై జీవితాన్ని త్యాగంచేశారనీ, వారి మరణం మనకు తీరనిలోటనీ, ఆంధ్రప్రజలు శాంతియుతంగా వుద్య

రేడియో

శుక్రవారం, డిశంబర్ 26 వ తేదీ

విజయవాడ

ఉ॥ 7 తెలుగు వా॥ 7-15 మద్రాసు (బి) వలె 7-30 మద్రాసువలె 8 ఆంగ్లమున వా॥.

మ॥ 1 మద్రాసు (బి) వలె 1-50 మద్రాసు (ఎ) వలె 1-40 హిందీలో వా॥ 1-50 తెలుగున వా॥ 4 గానసుధ (రికార్డు).

సా॥ 5-30 సంగీత ఉత్సవము (మద్రాసునుంచి రిలే) 6 వాద్యసంగీతం (రి) 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం 6-15 సంగీత శిక్షణ 6-30 గ్రామస్థుల కార్యక్రమం 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 నువార్త (రూపకం) రచన: రేవరెండి కె. విజయరత్నం 7-45 పున రుద్ధరణ: పతితులు (ప్రసంగం) ఈప్పుగంటి రత్నమాంబ 8 మద్రాసువలె 9 ఆంగ్లమున వా॥ 9-15 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా 9-30 సంగీత ఉత్సవము (మద్రాసునుండి రిలే)

మద్రాసు (ఎ)

ఉ॥ 7 స్వాగతం 7-15 తమిళమున వా॥ 7-30 ఎమ్. ఎస్. మోహనాంబాళ్ 8 ఆంగ్లమున వా॥.

మ॥ 12-30 జయలక్ష్మి గణపతి (గాత్రం) 1 మహిళామండలి (తమిళం) 1-30 గీతిమంజరి (రి) 1-40 హిందీలో వా॥ 1-50 గానమాలిక (రి) 2 తమిళమున వార్తలు 2-10 మద్రాసు (బి) వలె 4 మద్రాసు (బి) వలె 4-30 పాశ్చాత్య సంగీతం (రి)

సా॥ 5-30 సంగీతోత్సవం 6 ఆంగ్లమున వార్తలు 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణం వాణిజ్య వా॥ (ఆంగ్లం) 6-20 సి. ఎస్. రాజరత్నం (గాత్రం) 7 కావడిచిందు (రి) 7-15 తమిళమున వా॥ 7-30 సంధ్యాగానము (రి) 7-45 ద్వారం వెంకటస్వామి నాయుడు వయొలిన్ మారిళ్ల శేషరావు వయొలిన్ 9 ఆంగ్లమున వార్తలు 9-15 వ్యక్తిగత యాజమాన్యం ఆస్తిపాస్తులను గురించి మధ్యమ యుగంనాటి భావాలు (ఆంగ్ల ప్రసంగం) 9-30 మద్రాసు (బి) వలె.

మద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగున వార్తలు 7-15 టి యస్. రాజరత్నంపిళ్లై నాదస్వరం (రి) 7-30 మద్రాసు (ఎ) వలె.

మ॥ 12 కార్మికుల కార్యక్రమం 12-30 మద్రాసు (ఎ) వలె 1 గీతిమాలిక (రి) 1-30 ఆంగ్లమున వార్తలు 1-40 గీతిమంజరి (రి) 1-50 తెలుగున వా॥ 2 వయొలిన్ నిలయవిద్వాంసుడు 2-15 ఎ. వి. రమణన్ (గాత్రం) 4 మేడూరు వెల్లం చక్రవర్తి (గాత్రం).

బీహార్ కాంగ్రెస్ ఎన్నికలపై కార్యవర్గ తీర్పు

పునర్విమర్శ చేయాలని ప్రదేశ్ సంఘ సూచన

పాట్నా, డిశంబరు 23: కాంగ్రెస్ సభ్యులను చేర్చడాన్ని గురించి, ఏ ఐ. సి. సి. సభ్యుల ఎన్నికను గురించి తమ రాష్ట్రం విషయమై కాంగ్రెస్ కార్యవర్గం చేసిన నిర్ణయాన్ని పునః పరిశీలించ వలసిందని కోరుతూ బీహార్ కాంగ్రెస్ తాలూకు జిల్లా కార్యవర్గాలన్నీ సదాకత్ ఆశ్రమంలో సమావేశమై ఒక తీర్మానాన్ని చేశాయి. బీహార్ రాష్ట్రంలో చేర్చిన కాంగ్రెస్ సభ్యుల జాబితాలు, జరిగి ఏ. ఐ. సి. సి. ఎన్నికలు చెల్లవు అని అ॥ భా॥ కార్యవర్గం నిర్ణయించింది.

రాధాకృష్ణ వయొలిన్ 4-30 మద్రాసు (ఎ) వలె.

సా॥ 5-30 మద్రాసు (ఎ) వలె 6-20 రవిశంకర్ సితార్ (రి) 6-30 గ్రామస్థుల కార్యక్రమం 7 తెలుగున వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-45 మద్రాసు (ఎ) వలె 9-30 సంగీత ఉత్సవము

హైదరాబాదు

ఉ॥ 7 తెలుగున వార్తలు 7-45 వానిలాల సుబ్రహ్మణ్య భాగవతార్ (గాత్రం) 7-45 కొంతలా పల కర్ణి భిజన్ 8-0 ఆంగ్లమున వా॥ 8-15 హిందీలో వా॥ 8-30 గీత్ (రి) 8-40 హుస్సేన్ అలీ ఘజలే 8-55 శాంతిలా పులకర్ణీ

మ॥ 12-30 గీత్ తుమ్రీ (రి) 12 50 మహారాష్ట్రమున వా॥ 1-0 బాజ్ సంగీత్ (రి) 1-10 ఘంటసాల (రి) 1-20 వయొలిన్ (రి) 1-30 ఆర్. బాలసరస్వతి (రి) 1-40 ముపీరి సుబ్రహ్మణ్యయ్యర్ 1-50 తెలుగున వార్తలు.

సా॥ 5-30 మహారాష్ట్రమున కార్యక్రమం 6-0 హుస్సేన్ అలీ ఘజలే 6-10 స్థానిక ప్రకటనలు 6-15 గ్రామసీమ 7-0 తెలుగున వా॥ 7-15 శాంతిలా పులకర్ణి ఖయాల్ 7-35 హుస్సేన్ అలీ ఘజలే 7-45 కన్నడమున వా॥ 8-0 ఉర్దూలో వా॥ 8-15 విశ్వవిద్యాలయాల కార్యక్రమం అనువాదిత ప్రపంచంలో రేడియో యం. కె. వెల్లోడి (ఆంగ్ల ప్రసంగం) 8-30 మీరు కోరినపాటలు (రి) 9-0 ఆంగ్లమున వా॥ 9-15 విజ స్వరూపము (వాటిక) రచన పాల సుమ్మి పద్మరాజు 9-45 కె. ఆర్. వెల్లం చక్రవర్తి (గాత్రం).

ప్రభుత్వం సర్ ఛార్జీ వసూలు చేయడం న్యాయమే

బియ్యం మరల యజమానుల దావాలు

కొట్టివేస్తూ బందరు సబార్డినేట్ జడ్జి తీర్పు

బందరు, డిసెంబర్ 20: స్థానికమిల్లుల యజమానులపద్ద ప్రభుత్వం తరపున నిలవవున్న బియ్యంధరలు పెరుగగా లభించిన లాభాలు తమకే రావాలంటూ ఈ జిల్లాలోని మిల్లుల యజమానులు అనేక దావాలు వేశారు. ఈ కేసు లన్నింటిలోను విషయం ఒకటే కనుక అవన్నీ బందరు సబ్ కోర్టుకు విచారణకై మార్చబడినవి. ఈ దావాల విచారణ జరుగుతుండగా ఆరు సరు ప్రభుత్వంతో రాజీపడి దావాలు లోగడనే ఎత్తివేసుకొన్నారు. మిగతా 89 కేసులను విచారించి బందరు ప్రిన్సిపల్ సబ్ జడ్జి శ్రీ హెచ్. దేవదానుగారు నిన్న కొట్టివేశారు. వాదులు ప్రభుత్వానికి ఖర్చులు కూడా యిచ్చుకోవాలని తీర్పులో వున్నది. అవిధంగా వాదులందరు ప్రభుత్వానికి సుమారు 50,000 రూపాయలు ఖర్చులక్రింద చెల్లించుకోవలసివుంటుందని తెలుస్తున్నది.

మద్రాసురాష్ట్రంలో ఈ సర్ ఛార్జీ కొరకు ప్రభుత్వంపై పశ్చిమగోదావరి జిల్లా తంజావూరుజిల్లాలలో ఇదే విధంగా ఆయాప్రాంతాలలోని పన్నులు ప్రభుత్వంపై దావాలు వేయగా వాదులకు అనుకూలంగా ఖర్చులతో సహా డిక్రీలు లభించగా ఈ జిల్లాలో మాత్రమే అందుకు వ్యతిరేకంగా జరిగిన విషయం గమనీయం. వాదుల కథనం ఇది:

"మిల్లు యజమానులు తమ సొంత బాధ్యతలమీద, సొంతడబ్బుతో పరుకొని, తమ ఖర్చులమీద గిడ్డంగులలో నిలవయుంచి, అవసరమైనప్పుడు దానిమీద బ్యాంకులలో ఆ ప్పులు తెచ్చుకొంటున్నారు. ఈ పరుకుల మీద వచ్చే లాభనష్టాలన్నీ మిల్లుల యజమానులే భరిస్తున్నారు ఈ పరిస్థితులలో 7-12-47 నుంచి 21-12-48 నుంచి మిల్లుల యజమానులవద్ద నిల్వవున్న బియ్యం, ధాన్యాల ధరలు ఇంపీరియల్ మణుగుకు ఒకటికి రు 1-6-0 పెంచి సర్ ఛార్జీ వసూలుచేసింది. ఈ పరుకు యజమానులదే కనుక ఇలా సర్ ఛార్జి వసూలు చేయడం అక్రమం. భారతరాజ్యాంగానికి వ్యతిరేకం."

వాదులు ప్రభుత్వం ప్రతివిధులుగా ధాన్యం సేకరించారనీ, వారికి ధాన్యం మీద సాంతహక్కులనే వేరే లేవనే, ఆ హక్కులన్నీ ప్రభుత్వానివేనని, ధరలు పెరగడంవల్ల వచ్చే లాభాలు ప్రభుత్వానివే సంక్రమించాలనీ ప్రభుత్వంవారివాదన. ప్రభుత్వవారి వాదనను సబ్ జడ్జి అంగీకరిస్తూ వాగులు ప్రభుత్వానికి ఖర్చు లివ్వాలని తీర్పు చెప్పారు. (స్వ. వి.)

గోదావరిడెల్టా వ్యవసాయదారుల మహాసభ వాయిదా

రాజమండ్రి, డిసెంబరు 22: ఇటీవల ఆంధ్రదేశంలో రైళ్ళ రాకపోకలు మొదలయినవని ఆగిపోయి ఆటంకాలు ఏర్పడ్డంగువల్ల గోదావరి డెల్టా వ్యవసాయదారుల మహాసభ వాయిదా పడిందనీ జనవరి 2వ వారంలోగాని 3వ వారంలోగాని పదరు మహాసభ జరుగగలదనీ ఆ సంఘం కార్యదర్శి శ్రీ కాంగ్రేసుల జగన్నాథరావు గోపాలరావుగారొక ప్రకటన చేస్తున్నారు.

సింహాలబారి బడి రెండుప్రాణాలు నష్టం

రాజకోట, డిశంబరు 23: ఒక వ్యాపారస్థుడు రెండెడ్ల బండిమీద ప్రయాణం చేస్తూండగా కౌలిపట్ గ్రామం వద్ద గిర్ అరణ్యాలలోని సింహాలు రెండు వచ్చి మీదపడ్డాయి. వ్యాపారస్థునికి తీవ్రమయిన గాయాలయి, దరిమిలాను చనిపోయాడు. ఎడ్లలో ఒకటి అక్కడే చచ్చిపోయింది. రెండోది కాడితాళ్లు తెంపుకొని పారిపోయింది ఒక సింహం మనిషిమీదికి రెండోది ఒక ఎద్దుమీదికి పోయినందున రెండోఎద్దు తప్పించుకోగలిగింది వ్యాపారస్థుని ఆ పరిసరంలోని బోయవాడకు చేరారు. అతడు అక్కడ చనిపోయాడు.

ప్రొహిబిషన్ సిబ్బంది పై ఫిర్యాదు

పెడననివాసిద రఖాస్తు

బందరు, డిసెంబరు 21: మద్యపాన నిషేధశాఖలోని స్థానికోద్యోగులు తమను స్టేషనుకు తీసుకొనివెళ్ళి బలవంతంగా తెల్లకాగితాలమీద సంతకాలు చేయించుకున్నారనీ, మద్యనిషేధ చట్టంక్రిందగాని, మరి ఏ యితర చట్టంక్రిందగాని తా పెట్టువంటి పెరము చేయలేదనీ, ఈ విషయం గురించి జిల్లా ప్రొహిబిషన్ ఆఫీసరుగారు పెడన వచ్చినప్పుడు చెప్పకోగా అక్కడి ప్రొహిబిషన్ గార్డులలో ముగ్గురు బదిలీ చేయబడ్డారనీ, ఆ కోపంతో పెడనస్టేషన్ ప్రొహిబిషన్ గార్డులు తాను ఇంటివద్ద లేనిసమయాన ఇంట్లో జొరబడి తినను పెడుతున్నారనీ పెడన వాస్తవ్యుడు శ్రీ మోడీ రాఘవులు అనే ఆయన జిల్లా కలెక్టరుగారికి నిన్న ఫిర్యాదుచేశాడు తాను కనిపించినప్పుడల్లా స్టేషనుకు రమ్మని స్టేషనుగార్డులు తినను బలవంతం చేస్తున్నారనీ, ఈ విషయమై వెంటనే విచారణ జరిపించాలనీ, విచారణ జరిగేలోపుగా వారు తినపై ఎట్టి దౌర్జన్యం జరుపకుండా ఉత్తరువు లివ్వవలసిందిగా కూడా పదరు ఫిర్యాదిత తన దరఖాస్తులో కలెక్టరుగారిని అభ్యర్థించాడు. ఈ దరఖాస్తును కళ్ళను ఉన్నతాధికారులకు కూడా పంపించినట్లు తెలుస్తున్నది. (స్వ వి.)

అఖిలభారత ఫార్వర్డ్ బ్లాక్ సమావేశం

పూరీ, డిసెంబర్ 23. అఖిలభారత ఫార్వర్డ్ బ్లాక్ 6వ మహాసభ డిసెంబర్ 28 నుంచి 31 వరకూ పూరీలో జరుగుతుందని ఆహ్వాన సంఘాధ్యక్షుడు దివాకర్ పట్నాయక్ (ఎం ఎల్. ఎ.) గారు తెలియ చేస్తున్నారు.

డా॥ ఎస్. రాధాకృష్ణన్

ఇందూరు, డిసెంబరు 23: భారత రిపబ్లిక్ ఉపాధ్యక్షులు డా॥ ఎస్. రాధాకృష్ణన్ గారు జనవరి 31వ యిక్కడికి వస్తారు. ఇక్కడ వుండే రెండు రోజులలో ఉపాధ్యక్షులు హనాల్కొండ కాలేజి వార్షిక పాంఘిక సమావేశంలో ప్రధాన అతిథిగా వుంటారు. కళాశాలలో రవీంద్రనాథ్ ఠాగూరు శిలా విగ్రహమును ఆవిష్కరిస్తారు.

రాష్ట్రీయోపాధ్యాయ పండితపరిషత్తు ఉపసంఘం

పంచమవార్షికోత్సవం

తిరుపతి, డిసెంబరు 23. రాష్ట్రీయోపాధ్యాయ పండితపరిషత్తు చిత్తూరుమండలోపసంఘం పంచమ వార్షికోత్సవం ఈనెల 21 వ తేదీన శ్రీ ఎస్. నుర్రంరెడ్డిగారి అధ్యక్షతన జరిగింది. చిత్తూరు మండలంలోని పండితులు, కడప, మద్రాసు ప్రాంతాలలోని విద్యాధ్యక్షులు, శ్రీ వెంకటేశ్వర ప్రాచ్య కళాశాలాధ్యాపక విద్యార్థులు మొదలయినవారు ఈ వుత్సవంలో పాల్గొన్నారు. శ్రీ వి. ఎస్. నారాయణగారు సభికులకు స్వాగతం చెప్పారు. శ్రీయుతులు విద్వాన్ వేదం వెంకటకృష్ణశర్మ, జె చెన్నారెడ్డి, విద్వాన్ సూరికుచ్చి కృష్ణమూర్తి, కవి శేఖర విద్వాన్ విశ్వనాథ వరసింహంగారలు పుష్పమాలాలంకృతులై అధ్యక్షునితోపాటు వేదికమీద ఆసీనులయినారు విద్వాన్ శ్రీ తిరుపేంగడ సూరిగారు వార్షికనివేదిక చదివారు. నేటి పండితుల పరిస్థితులు, పాఠ్యపణాళికలు, విద్యాభివృద్ధిమార్గములు, మాతృభాషా ప్రాముఖ్యం మొదలయిన విషయాలను గురించి శ్రీయుతులు సూరికుచ్చి కృష్ణమూర్తి, చెన్నారెడ్డి విశ్వనాథ వరసింహంగారలు వివరంగా ఉపన్యసించారు అనంతరం సన్మానోత్సవాలుగా పరిమత్తు వారిచే నిర్మయించబడిన విద్వాన్ శ్రీ వేంకటకృష్ణశర్మగారిని శ్రీ కవనులూరు శివరాయ్యగారు సభికులకు పరిచయం చేసి, వారికి విద్వత్కవి విభూషణ అనే బిరుదు ఇవ్వాలని తీర్మానం ప్రతిపాదించారు. తదనుగుణంగా అధ్యక్షులు సభాముఖమున శ్రీ శర్మగారిని బిరుదు ప్రధానంతోను దుశ్శాలువతోను సత్కరించారు. శ్రీ శర్మగారి రచనలలో కొన్నింటిని శ్రీ సుబ్రహ్మణ్యంగారు శ్రావ్యంగా చదివి వినిపించారు. విద్వాన్ శ్రీ కాకు వాగనార్య, విద్వాన్ శ్రీ కవి మలూరి శివరామయ్య, వెంకటరెడ్డిగారలు శర్మగారిని ప్రశంసిస్తూ పద్యాలు చదివారు. తమ కొనర్చబడిన సత్కారమునకు శ్రీ శర్మగారు కృతజ్ఞత చెప్పారు. ఆంధ్రభాషా సేవచేసే పండితుల సమావేశాలు తరచుగా జరుగుతూండాలనీ, కవిపండితి సన్మానములద్వారా సారస్వత పోషకులకు ప్రోత్సాహమివ్వాలనీ అధ్యక్షులు తమ తోలిపలుకులలో అన్నారు. ఆంధ్రరాష్ట్రోద్యమంలో ఆత్మార్పణమైన శ్రీ పొట్టి శ్రీరాములుగారి నిర్యాణానికి సంతాపం ప్రకటిస్తూ ఒక తీర్మానం, పండితుల వేతనాలను పెంచాలని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ ఒక తీర్మానం, ఒకటవఫారంనుంచి ఆరవఫారంవరకు హిందీని ప్రతిభాద్యార్థి విరిగా నేర్చుకునే విధానం అమలు జరుపవలసిందిగా ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ మరొక తీర్మానం పండితులందరు విధిగా ఎస్ ఎస్ ఎల్. సి. లో ఉత్తీర్ణులయి వుండాలనే నిబంధనను రద్దు చెయ్యాలని మరొక తీర్మానం చేశారు. క్రొత్తసంవత్సరానికి అధ్యక్షుకార్యదర్శులుగా శ్రీ ఏ. రామాంజనేయులురెడ్డి, ఎమ్. కృష్ణాచారుగారలను ఎన్నుకున్నారు. శ్రీ ఆంజనేయశర్మగారి కృతజ్ఞతాభివందనాలతో సమావేశం పరిసమాప్తమయింది (స్వ వి.)

"గోవధ నిషేధం గురించి ప్రభుత్వం శ్రద్ధవహింపకతప్పదు"

దేశవ్యాప్తంగా సాగుతున్న ఉద్యమంపై కేంద్ర ఆహారమంత్రి అభిప్రాయం

పాట్నా, డిసెంబరు 24: గోవధ నిషేధాన్ని గురించిన ఉద్యమం దేశవ్యాప్తమై, ఆ విషయాన్ని గూర్చి ప్రభుత్వం ఇక అశ్రద్ధవహించేందుకు వీలులేనిస్థితి ఒకటి ఏర్పడిందని భారత ఆహారమంత్రి శ్రీ రఫీ అహ్మద్ కిద్వాయీ నేడిచ్చట వ్యక్తం చేశారు.

భారతదేశం ప్రజాస్వామ్య దేశం. అధికసంఖ్యాకులయిన జనులు గోవధను నిషేధించాలని కోరినట్లయితే, అట్లా దానిని నిషేధించడమే యోగ్యం అని ఆయన అన్నారు.

బీహార్ రాష్ట్ర గోశాల ఫెడ్రేషన్ (ఫెడరేషన్) వారి ఆధ్వర్యంలో జరిగిన గోసేవా మహాసభను శ్రీ కిద్వాయీ ప్రారంభించారు. ఈసభ పాట్నాలో శ్రీ కృష్ణా గోశాలలో జరిగింది. శ్రీ కిద్వాయీ సభలో దేశం పశుసంపదను పరిరక్షించుకోవలసివున్న అవసరాన్ని గూర్చి, పశుజాతిని పుట్టుకను ఉన్నతికి తోడ్పడవలసివున్న అవసరాన్ని గూర్చి మాట్లాడారు.

పండిత శాకూర్ దాస్ భార్గవా ఈ సభకు అధ్యక్షత వహించారు. గోవధ నిషేధానికి పండిత నెహ్రూ వ్యతిరేకి అని తెలిసియుండడం అవి వేకమని భారత దేశంలో ఎవ్వరూ అందుకు వ్యతిరేకులు కారని, ఆఖరికి రాజ్యాంగంలో గూడా ఈవిషయం ఉటంకింపబడి వున్నదని ఆయన తన అధ్యక్షోపన్యాసంలో స్పష్టం చేశారు.

క్రిస్మస్‌కు అపూర్వవిడుదల
25-12-52 గురువారం
అశోక్ & రాజకుమారి
(మద్రాసులో)
భారతీయ చలనచిత్రాల్లో ప్రప్రథమముగా ముగ్గురు గొప్ప తారలు
అశోక్ కుమార్ ; నర్గీస్ ;
రాజ్‌కపూర్ నటించిన
ఆర్టు ఫెంటర్ వారి అద్భుతచిత్రం
"బీవీ"
ప్రేమ పెనుగాలిలో దిక్కులు తెలియక క్రమలపాలైన ముగ్గురు కథ, మీ కండ్లముందే జరిగినట్లు చిత్రింపబడింది.
రోజూ 3 ఆటలు మ॥ 3-15; సా॥ 6-15; రా॥ 9-30.
రు. 2-8-0 & 1-14-0 లకు ఉ॥ 9-30 నుండి 11-30 వరకు
అడ్వాన్సు బుకింగ్ కలదు.
పాలెస్, పాలెక్సు-హైదరాబాద్ (దక్కన్) మనోహర్-సికిందరాబాద్



విజయవాడ	—	శ్రీ మారుతీ	కాకినాడ	—	క్రౌన్ టాకీస్	గుంటూరు	—	ప్రభాకర్ టాకీస్	27-వ తేది నుండి		
బందరు	—	మినర్వా	విజయనగరం	—	బొద్దూవారి థియేటర్	తెనాలి	—	వెంకటేశ్వర టాకీస్	భీమవరం	—	మారుతీ
రాజమండ్రి	—	కృష్ణాపిక్చర్ పాలెస్	విశాఖపట్టణం	—	లక్ష్మి టాకీస్	బళ్లారి	—	ప్రభాత్	తణుకు	—	వెంకటేశ్వర

త్వరలో: నెల్లూరు — అనంతపూర్ — కర్నూలు — హైదరాబాద్ — సికిందరాబాద్ — బెంగుళూరు.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, Madras.